**అడ్వకేట్ సంపత్ కుమార్ హత్య కేసును ఛేదించిన ధర్మవరం వన్ టౌన్ పోలీసులు**

• కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి హత్యను 13 రోజుల్లో ఛేదించిన వైనం.

2


# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


**అధికారుల పాలన వద్దు..ప్రజా పాలన ముద్దు**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

➤ మిగతా 5వ పేజీలో..

సూర్యాపేట | బుధవారం | 12-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 108 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ

- **మద్దతు లేఖల సమర్పణ..ప్రమాణానికి అనుమతి**
- **అంతకుముందే గవర్నర్‌ను కలసిన కూటమి నేతలు**
- **ఎన్‌డిఎ నేతగా చంద్రబాబును ఎన్నుకున్న లేఖ అందచేత**



విజయవాడ,జూన్11( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడానికి రంగం సిద్దం అయ్యింది. దీనికి సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నారా చంద్రబాబు నాయుడును గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. ఆ క్రమంలో తనకు మద్దతు ఇచ్చిన 163 మంది ఎమ్మెల్యేల జాబితాను ఈ సందర్భంగా గవర్నర్‌కు చంద్రబాబు అందజేశారు. భేటీ అనంతరం రాజ్‌భవన్ నుంచి ఉండవల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు కూటమి నేతలు అచ్చన్నాయుడు, నాదెండ్ల మనోహన్, పురందేశ్వరిలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలసి చంద్రబాబును నాయుకుడిగా ఎన్నికున్నట్లు లేఖ అందించారు. ఆయనను సిఎంగా ఆహ్వానించాలని కోరారు. దీంతో చంద్రబాబు ప్రమాణానికి లైన్ క్లీయర్ అయ్యింది.

రాజ్‌భవన్‌లో ఆంధప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఎన్డీయే కూటమి నేతలు కలిశారు. టీడీపీ తరపున అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి పురంధేశ్వరి, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. సభా నాయకుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ చేసిన తీర్మానాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేశారు. 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు ఎన్డీయే కూటమి నేతలు లేఖ ఇచ్చారు. ఈ తీర్మానాన్ని పరిశీలించిన గవర్నర్.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కూటమి నేతలను ఆహ్వానించారు.

గవర్నర్‌తో భేటీ అనంతరం కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటు అంశాలను వివరించామని తెలిపారు. శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును మూడు పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఆ వివరాలను గవర్నర్‌ను కలిసి అందజేశామని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానించాలని కోరామన్నారు. సాయంత్రం గవర్నర్ కార్యాలయం నుంచి రాజ్యాంగపరంగా పిలుపు వస్తుందన్నారు. బుధవారం నాడు చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. జనసేన పీఏసీ ఛైర్మ్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజల విజయంగా భావిస్తున్నామన్నారు. గవర్నర్‌కు కూటమి తరపున కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని కోరామన్నారు. ఇది రాజ్యాంగ పరమైన పక్రియ అని.. గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానిస్తారని నాదెండ్ల చెప్పారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం, సుపారిపాలన కూటమితోనే సాధ్యం అని చెప్పారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తవగా.. చిన్న చిన్న పనులను సైతం పూర్తి చేస్తున్నారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, సినీ ప్రముఖులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నాయి. గన్నవరం ఎయిర్‌పోర్ట్ సమీపంలో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఆయన చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించనున్నారు. అందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బరిలో నిలిచి గెలిచింది. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ గవర్నర్ కోరారు. ఉదయం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో కూటమి ఎమ్మెల్యేలంతా చంద్రబాబును పార్టీ నేతగా ఎన్నుకున్నారు. ఇక కూటమిలోని జనసేన. బీజేపీ ఎమ్మెల్యేలకు కీలక మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నట్లు ఓ చర్చ సైతం సాగుతుంది. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో బుధవారం విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ నగరం నుంచి గన్నవరం వెళ్లే వాహనాలను పోలీసులు మళ్లించనున్నారు. విజయవాడ రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లే వాహనాలతో పాటు.. అంబులెన్స్, అత్యవసర ఆరోగ్య చికిత్స వాహనాలకు మాత్రమే అనుమతి ఉండనుంది.



# రామోజీ మరణం తీరని లోటు

**కటుఉంబ సభ్యులకు సిఎం రేవంత్ పరామర్శ**

హైదరాబాద్,జూన్11( నిజం చెపుతాం న్యూస్ )

రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆరోజు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉండటంతో రామోజీరావు పార్థివదేహానికి నివాళు లర్పించ లేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని 'ఈనాడు' ఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరితో పంచుకున్నారు. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. ఆయనకు ప్రత్యామ్నాయం లేదన్నారు. రామోజీ చూపిన మార్గంలో వారి కుటుంబ సభ్యులు, సంస్థలు ప్రజల తరపున నిలబడాలని ఆకాక్షించారు. ఆయన ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. అలాగే దివంగత రామోజీరావుకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి నివాళు లర్పించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చిన ఇంద్రసేనారెడ్డి.. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు ప్రజలు అభిమానించే రామోజీరావు.. అందరికీ ఆర్శప్రాయుడని తెలిపారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ప్రియాంక పోటీ చేసివుంటే మోడీ ఓడిపోయేవారు

- **రాయబరేలి పర్యటనలో రాహుల్ సంచలన వ్యాఖ్య**

లక్నో,జూన్11నిజం చెపుతాం)

ఈ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓడిపోయేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కనీసం రెండు, మూడు లక్షల ఓట్ల తేడాతో తన సోదరి చేతిలో పరాజయం పాలయ్యేవారని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో నిర్వహించిన ప్రత్యేక సభలో పాల్గొన్న రాహుల్, ప్రియాంక గాంధీలు.. లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలాన్ని తగ్గించేందుకు రాయ్‌బరేలీ, అమేఠీలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో 'ఇండియా' కూటమి



పార్టీలన్నీ ఐకమత్యంతో పోరాడాయి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల్లో మెరుగైన ఫలితాల విషయంలో అహం ప్రదర్శించబోమని, ప్రజాప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సామాన్యులను విస్మరించి.. పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులకే

మోదీ ప్రాధాన్యం ఇచ్చారని.. అందుకే అక్కడ భాజపాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. అమేఠీ, రాయ్‌బరేలీల్లో హస్తం పార్టీకి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ రోజు దేశమంతా అవధ్ (అయోధ్య) వైపు చూస్తోందని.. స్వచ్ఛమైన, అంకితభావంతో కూడిన రాజకీయాలు అవసరమనే సందేశాన్ని ఈ ప్రాంతం చాటిచెప్పినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రోజూ రెండు, మూడు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించి, మిగతా సమయంలో పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యానని చెప్పారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ శ్రేణుల సమన్వయంతోనే యూపీలో భారీ విజయాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటలైన రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ, అమేఠీ నుంచి కిశోరీలాల్ శర్మ గెలుపొందిన విషయం తెలిసిందే. అయోధ్య క్షేత్రం ఉన్న ÷జాబాద్‌లో కమలం అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లల్లూ సింగ్‌పై ఎస్పీ దళిత నేత అవధేశ్ ప్రసాద్ విజయం సాధించారు. మరోవైపు.. యూపీలోని మొత్తం 80 స్థానాల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 సీట్లు సాధించాయి. భాజపా 33 స్థానాలకే పరిమితమైంది.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య.**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై, మాట్లాడారు.ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు అందరు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలో కోఆర్డినేట్ చేసుకుంటూ అభివృద్ధిలో ముందు ఉంచాలని అన్నారు. రేపటి నుంచి పాఠశాలలో ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ బడీలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా బస్సులు నడపడాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున గ్రామాలలో శానిటేషన్ పనులను అధికారులు చేపట్టాలని సూచించారు. అందరూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఒకరి సహకారం మరొకరు తీసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల స్వామేలు,కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ నగేష్, జెడ్పిటిసిలు,ఎంపీపీలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



**పలు ప్రాంతాలు జలమయం**

హైదరాబాద్,జూన్11 నిజం చెపుతాం)

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జోరువాన పడింది.. చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో వాన పడుతోంది. కుకట్‌పల్లి, కేపీహెచ్‌పీ, మియాపూర్, ఎల్‌బీ నగర్,ఉప్పల్, కాప్రా, మేడ్చల్‌లో కూడా కుండపోత వాన కురుస్తోంది. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక పలు చోట్ల హైదరాబాద్ రోడ్లు చెరువులను తలపించాయి. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం పడడంతో సికింద్రాబాద్, అల్వాల్, కంటోన్మెంట్, బేగంపేట్, పంజాగుట్ట, అమిర్ పేట్, కూకట్ పల్లి, మాదాపూర్, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్ బాగ్, అబిడ్స్ , నారాయణగూడ, కాంచన్ బాగ్, అలియబాద్, సంతోష్ నగర్, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, శాలిబండ, ఫలక్ నుమా, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, కొంపల్లితోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షానికి రోడ్లపై వరద నీళ్లు ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మల్లికార్జున్ నగర్ మల్లికార్జున నగర్, అశోక్ నగర్ ప్రాంతాలలో వర్షానికి కాలనీ రోడ్లు జలమయ మయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ ప్రాంతంలో వర్షం కురిసి తగ్గడంతో ఒకేసారి రోడ్లపైకి వచ్చిన వాహనాలతో వరంగల్ టూ మేడిపల్లి, ఉప్పల్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# ఏపీలో ఎయిర్‌పోర్ట్‌ల అభివృద్ధికి కృషి

**భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేయడమే లక్ష్యం**

**కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

అమరావతి,జూన్11(నిజం చెపుతాం)

ఏపీలో ఎయిర్‌పోర్ట్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులను జెట్ స్పీడ్‌తో పూర్తి చేసి, విమానాల రాకపోకలను ప్రారంభించడే తన తొలి లక్ష్యమన్నారు. ఈ శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, కొత్త అవకాశాలను వెతకడం సాధ్యపడుతుందని అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి బాధ్యతలను ప్రధాని మోదీ ఏరి కోరి తనకు అప్పగించారని చెప్పారు. తనపై మోదీ ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతానని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించడంలో పౌర విమానయాన శాఖ పాత్ర చాలా ఉందన్నారు. యువకుడివి, విదేశాలు తిరిగావు, ఇంజనీరింగ్ విద్యాభ్యాసం ఉంది.. కాబట్టి ఈ శాఖను నీకు ఇస్తున్నాను అంటూ ప్రధాని మోదీ చెప్పారని వెల్లడించారు. విమానయాన శాఖలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. పొరుగునే ఉన్న తెలంగాణలో కూడా విమానయాన రంగానికి తోడ్పాటు అందిస్తానని చెప్పారు. తెలంగాణలో ఉన్న తెలుగు ప్రజల మనసు గెలుచుకునేలా పని చేస్తానన్నారు. వైయస్సార్సీపీ పాలనలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలంటే 30 శాఖలు మన చేతిలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వాస్తవ పరిస్థితిలో అది సాధ్యపడదని.. కానీ మిగతా శాఖలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవచ్చన్నారు. అత్యంత చిన్న వయసు క్యాబినెట్ మంత్రిగా అందరి దృష్టి తనపై ఉంటుందని.. దానికి తగ్గట్టే వ్యవహరిస్తానన్నారు.

## సచివాలయం సిబ్బంది కొత్త ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచెయ్యాలి లేకపోతే చర్యలు తప్పవు



కడియం ఎంపీపీ ప్రసాద్

రాజమహేంద్రవరం రూరల్: జూన్ 11 (నిజం చెపుతాం న్యూస్ కడియం) కడియం ఎంపీపీ వెలుగు బంటి ప్రసాద్ మంగళవారం స్థానిక మండల పరిషద్ సమావేశం మందిరంలో,మండల స్థాయి అధికారులతో, సచివాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు.మండలం లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని, మండలం లోని అన్నిగ్రామాలలో 5000 మొక్కలు నాటాలని. ప్రజలకు మెరుగయిన. సేవలు అందించాలని. ప్రభుత్వం నియమించిన సమయంలో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ కోరారు.కొత్త ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి ఆర్. మనోజ్, %జూ=ణ% విక్టర్ బాబు, %ూూ% బాబూరావు, %ూజు% లు, సెక్రెటరీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ఏపీ సెట్ ఫలితాల్లో వాసవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ



ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం) ఈ ఏపీ సెట్ ఫలితాలలో పట్టణంలోని వాసవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని పంచాంగం సుప్రియ ఎంసెట్ ఫలితాలలో 2702 వా ర్యాంకును సాధించి అవురా అనిపించింది. వాసవి కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన సుబ్రహ్మణ్యం, వీణారాణి దంపతుల కుమార్తె వాసవి బాలికల జూనియర్ కళాశాలలో కూడా చదువులో కూడా అత్యంత ప్రతిభ కనపరచడం జరిగిందని తెలిపారు. అనంతరం సుప్రియ కు ఇంతటి ర్యాంకు సాధించినందుకు శుభాకాంక్షలు తో పాటు మిఠాయిని తినిపించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సుప్రియ మాట్లాడుతూ తాను ఉత్తమ ఇంజనీర్ కావడమే లక్ష్యంగా తాను చదువును కొనసాగిస్తున్నానని తెలిపారు. మొత్తం మీద ఒక బ్రాహ్మణ కులములో ఈ ర్యాంకు రావడం పట్ల బ్రాహ్మణ సంఘం కూడా ఆశ్రం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శివశంకర్, అధ్యాపక, బోధ నేతర సిబ్బంది, తోటి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈఎపి సెట్ లో మోడరన్ ర్యాంక్ ల జోరు..





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 11.. నిజం చెపుతాం న్యూస్..

మంగళవారం ప్రకటించిన ఈఎపి సెట్ లో మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకు లు సాధించి పట్టణంలో ప్రధమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి.వి. రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ..కె.సుహర్షిత్ 1461 వ ర్యాంక్,పి. వి. వి. మేఘన 2506 వ ర్యాంక్,ఎల్ నిఖిత దేవి 3746 వ ర్యాంక్, పి. వినయ శ్రీ 6222 వ ర్యాంక్,పి.వి.వి.లక్ష్మి దుర్గ 7152 వ ర్యాంక్ ,ఎన్ ఎస్ టి సంతోష్ 9055వ ర్యాంక్,డి.ఎస్.గురుదత్త

9838 వ ర్యాంక్,ఓ.సత్యవతి 9889వ ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు. అలాగే 25,000లోపు 27మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి.వి. రావు మాట్లాడుతూ.. పటిష్టమైన ప్రణాళిక, అత్యుత్తమ బోధన వల్ల ఈ విజయం సాధ్యమైనదని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతీ పోటీ పరీక్షలలో మోడరన్ జైత్రయాత్ర కొనసాగించడం ఆనందదాయకం అని అన్నారు. విజేతలను మోడరన్ అధినేత లయిన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్

సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్ ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్

సి.హెచ్.శ్రీనివాస్, మోడరన్ కాంపిటేటివ్ సెల్ స్టాఫ్, మోడరన్ ఇంటర్మీడియట్ సిబ్బంది, అభినందించారు.

## అడ్వకేట్ సంపత్ కుమార్ హత్య కేసును ఛేదించిన ధర్మవరం వన్ టౌన్ పోలీసులు

- కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి హత్యను 13 రోజుల్లో ఛేదించిన వైనం.
- నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన వైనం.
- 55 లక్షలకు హత్యకు అంగీకార ఒప్పందం.
- రూ.7,05,000 రికవరీ చేసిన వైనం.



ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, హిందూపురం అడ్వకేట్ బిర్రు సంపత్ కుమార్ హత్య కేసును 13 రోజుల్లోనే వన్ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాసులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 29వ తేదీన హిందూపూర్ పరిసర ప్రాంతాల్లో సంపత్ కుమార్ ని హత్య చేసి, శవాన్ని కారులో డిక్కీలో తీసుకుని వచ్చి ధర్మవరం చెరువు వద్ద పడవేసి వెళ్లడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. ఈనెల 11వ తేదీ ఉదయం కనగానపల్లి మండలం మామిళ్ళపల్లి క్రాస్ వద్ద, వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది సహాయంతో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ధర్మవరం రెండవ మరుగు వద్ద మే 29వ తేదీ అర్ధరాత్రి హత్య చేసి పడేసి పోయిన సంఘటనను, పోలీసులు ఛాలెంజ్గా తీసుకొని చేదించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం వన్ టౌన్ సిఐ శ్రీనివాసులు బృందాలుగా ఏర్పడి హత్యకు గల కారణాలను, హత్య చేసిన ముద్దాయిలు రామాంజనేయులు, రంగం రవీంద్ర, భూమా లోకేష్, కావలి శ్రీకాంత్, జంపుల శ్రీనివాసులు నాయుడులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మృతుడు లాయర్ సంపత్ కుమార్ తండ్రి రాజశేఖర్ హిందూపురం టౌన్ లో గల స్నేహితుడు శ్రీకాంత్ కి, ఈ కేసులో ముద్దాయిలైన కృష్ణారెడ్డి అతని కుమారుడు నాగార్జున రెడ్డి వారి మధ్య స్థలం తగాదా ఉన్న విషయమై ఇరువర్గాల మధ్య పలుమార్లు గొడవలు జరిగిందని తెలిపారు. అప్పుడే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇరువు వర్గాలపై పలు కేసులు కూడా నమోదు కావడం జరిగిందని తెలిపారు. సదరు విషయాలపై అవమానంగా భావించిన లాయర్ కృష్ణారెడ్డి అతని కుమారుడు నాగార్జున రెడ్డి ఎలాగైనా స్నేహితుడు శ్రీకాంత్ను, లాయర్ సంపత్తు కుమార్ ను చంపాలని కుట్ర పండడం జరిగిందన్నారు. ముదిరెడ్డిపల్లి కు చెందిన రామాంజనేయులు, అతని అనుచరులైన రంగం రవీంద్ర, భూమా లోకేష్, కావలి శ్రీకాంత్, జంపుల శ్రీనివాసుల నాయుడుతో ఈ కిరాయికి హత్య చేయమని అడ్వాన్సా ఐదు లక్షలు చంపకముందు ఇవ్వడం జరిగిందన్నారు. మే 29వ తేదీ రాత్రి సుమారు పదిన్నర గంటల సమయంలో హిందూపురం మండలం కోటిపి గ్రామము నుండి కర్ణాటక రాష్ట్రం చింతలపల్లికి పోవు తారు రోడ్డు పక్కన ఉన్న కాలువ దగ్గరకు పిలుచుకొని పోయి, లిక్కరు త్రాగించి కొడవలి, బాకు, బీరు బాటిల్ సీసాతో పొడిచి, నరికి చంపేసి, కారు డిక్కీలో వేసుకొని ధర్మవరం టౌనులో రెండవ మరుగు చెరువు వద్ద పడేసి పోవడం జరిగిందని తెలిపారు. కృష్ణారెడ్డి అనే వ్యక్తితో మే 30వ తేదీ ఉదయం అనంతపురం బళ్లారి రోడ్డులో పది లక్షల తీసుకొని, అనంతపూర్ లో కారు వదిలి పెట్టి హైదరాబాద్ వెళ్ళిపోయారని తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని, బృందాలుగా ఏర్పడి సాక్షాధారాలను సేకరించి, ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ఒక షిఫ్ట్ డిజైనర్ కారు, ఏడు సెల్ ఫోన్లు, రెండు పిడిబాకులు, మూడు కొడవళ్ళు, నగదు 7,05,000 రూపాయలు ముద్దాయిల నుండి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అడ్వకేట్ సంపత్ కుమార్ ని చంపడానికి 55 లక్షలు సెటిల్మెంట్ చేసుకున్నారని, 15 లక్షలు వారికి అందిందని తెలిపారు. ఈ కేసులో ఇంక ను పరారీలో ఉన్న ముద్దాయిలను త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

## దుళ్ల విద్యార్థిని బాల చంద్రిక కు ఎంసెట్ లో 148 ర్యాంక్, నీట్ లో 680 మార్కులు



రాజమహేంద్రవరం రూరల్:జూన్ 11 (నిజం చెపుతాం న్యూస్ కడియం) కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన వట్టి బాల చంద్రిక ఎంసెట్ ఫలితాలు లో రాష్ట్ర స్థాయిలో 148 ర్యాంక్ సాధించి సత్తా చాటింది.. ఆలాగే ఇటీవల వచ్చిన వైద్య కోర్సు కు సంబంధించి నీట్ ఫలితాలు లో 720 మార్కులకు గాను 680 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంక్ పొందింది.. చేనేత కుటుంబానికి చెందిన బాల చంద్రిక చదువుల్లో రాణించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చెందుతున్నారు..బాల చంద్రిక తండ్రి మల్లేశ్వర్ రావు, తల్లి నాగ కుమారి లు స్థానికంగా కిరాణా వ్యాపారం నిర్వహిస్తూ వుంటారు..ర్యాంక్ సాధించిన బాల చంద్రిక మాట్లాడుతూ వైద్య విద్య లో రాణిస్తూ కార్డియాలిజీ లో పట్టా పొంది నాణ్యమైన వైద్యాన్ని అందరికీ అందేలా నా వంతు సహకారం తో అందించాలని కోరిక ఉన్నట్లు తెలిపింది..మంచి లక్ష్యం తో వైద్య రంగం లో ముందుకు వెళ్లాలని సంకల్పం తో ఉన్న బాల చంద్రిక వైద్య విద్య లో ఉన్నతంగా రాణించాలని కోరుతున్నారు..అలాగే బాల చంద్రిక కాతేరు లోని తిరుమల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ చదవగా వెయ్యి మార్కులకు గాను 987 మార్కులు సాధించింది.. అలాగే చంద్రిక సోదరి పావని నూజివీడు ట్రిపుల్ ఐటీ లో చదివి ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతోంది..మల్లెస్వరావు , నాగ కుమారి దంపతులు ఇద్దరు కుమార్తెలు చదువుల్లో ఉన్నతంగా రాణించడం తో ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేసారు..

## అధికారుల పాలన వద్దు.ప్రజా పాలన ముద్దు-



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో అధికారుల పాలన పోయి ప్రజాపాలన రావాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ కార్యవర్గ సమావేశం మంగళవారం హిమాయత్ నగర్ చాంబర్స్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో మున్సిపల్ చైర్మన్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 చట్టాన్ని తీసుకొచ్చి పురపాలక సంఘాల కౌన్సిల్స్ ను నిర్వీర్యం చేసిందని, అధికారలన్నీ అధికారులకు అప్పగించి పాలకవర్గాలను పూర్తిస్థాయిలో నిరుపయోగంగా మార్చిందన్నారు. దీనితో కౌన్సిల్ ఉనికినే ప్రశ్నార్ధకంగా మారిందని ఇదేవిధంగా కొనసాగితే మున్సిపల్ కౌన్సిల్స్ ను కేవలం నామినేట్ చేసుకోవడం ఉత్తమ మార్గం అవుతుందన్నారు.కేంద్రంలో రాజీవ్ గాంధీ,పీవీ నరసింహారావు, ఇందిరమ్మ రాజ్యం రావాలని స్థానిక సంస్థల బలోపేతం చేయాలని 73,74 రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి స్థానిక సంస్థలకు అన్ని అధికారులు కల్పిస్తే దేశంలో ఎక్కడా లేనివిధంగాకేసీఆర్ సర్కార్ మున్సిపల్ పురపాలక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారులకు అధికారులను బదిలాయించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పురపాలక 2019 చట్టాన్ని సవరించి అధికారాలను మున్సిపల్ కౌన్సిల్ కు సీడీఎంఏ కు అప్పగించాలని దేశంలో ఇతర రాష్ట్రాల ఉన్న విధానంగానే మున్సిపల్ కౌన్సిల్ కు అధికారాలు కొనసాగించాలని ఆయన కోరారు. పురపాలక సంఘాల చైర్మన్ లకు నేరుగా ఎన్నికలు నిర్వహించి అన్ని అధికారాలు అప్పగించాలని వెన్ రెడ్డి రాజు కోరారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చైర్మన్లలో ఒక మంచి ఉత్సాహం,ఒరవడి నెలకొందని చట్టంలో మార్పులు తీసుకొస్తారని కౌన్సిల్ బలపడతాయని, పారదర్శకంగా పనిచేసేందుకు మరిన్ని సవరణలు జోడించాలని కూడా చైర్మన్లు అభిప్రాయపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కలెక్టర్లకు, ఎడిషనల్,కలెక్టర్లకు, కమీషనర్లకు అధికారాలు ఇవ్వడంతో కౌన్సిల్ ప్రమేయం లేకుండానే రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాల డబ్బులను ఇష్టనుసారంగా వారు కేటాయిస్తూ పాలకవర్గాల ప్రమేయం సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి, స్థానిక సంస్థలకే పెద్ద అవరోధంగా ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని పురపాలక సంఘాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని సిబ్బంది లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలన్నింటినీ విన్నవించాలని చాంబర్ సమావేశం నిర్ణయించింది. ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలు సాధించిన రేవంత్ రెడ్డికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది.మున్సిపాలిటీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ శ్రీమతి చిగుళ్లపల్లి మంజుల,బి.ఎస్. కేశవ్,కొప్పుల ఈశ్వర్,నేతి రాజమౌళి, అల్లంపల్లినరసింహ, వై.సుధ హేమేంద్ర, కప్పరి స్రవంతి, సి.స్వప్న తదితర ప్రతినిధులు హాజరయ్యారు.

## రోడ్డుకు చెట్టు విరిగి పడ్డ పట్టించుకోని అధికారులు



సంస్థాన్ నారాయణపురం జూన్11(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పుట్టపాక గ్రామంలోని పద్మశాలి కాలనీలో స్థానిక కల్యాణ మండపం వెనకాల గత నాలుగు రోజులుగా చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్నది.కాలినివాసులు ఇబ్బందిగా ఉన్నది అని కార్లకు బైకులకు రాకపోకలు ఇబ్బందిగా ఉందని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు అధికారులు పట్టించుకోని త్వరగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మొక్కు తీర్చుకున్న నారా చంద్రబాబు నాయుడు వీరాభిమాని దేప శ్యాంసుందర్ ముదిరాజ్

### దేశ రాజకీయాల్లోనూ చంద్రబాబుది కీలక పాత్ర- శ్యాంసుందర్ ముదిరాజ్



చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంథోళ్ మైసమ్మ దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు వీరాభిమాని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా విజయం సాధించి నాల్గవ సారి ముఖ్యమంత్రి అవుతున్న నేపథ్యంలో శ్యాంసుందర్ శ్రీ ఆంథోళ్ మైసమ్మ దేవాలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయం లో అర్చకులచే నారా చంద్రబాబు నాయుడి కుటుంబ పేరు మీద అర్చన చెయించారు. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ ముందుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.దేశాన్ని పాలించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కావడం తెలుగుప్రజలకు చాలా అభినందనీయం అని కోనియడారు. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆమైసమ్మ తల్లిని ముక్కకోవడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో నారా నందమూరి అభిమానులు దేప నాగేష్,మునుకుంట్ల నర్సింహ్మ,బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్,యండి సాదిక్,ముదిగొండ రమేష్,సిల్వేరు బిక్షపతి,ముదిగొండ వేంకటేష్,రాచర్ల ఈశ్వర్,దౌడి లింగస్వామి, సత్యబోయిన మల్లేష్,గుండ్ల లింగస్వామి, చందుపట్ల సాయి నేత,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 12న సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

### సభ్యులు సకాలంలో విచ్చేసి విజయవంతం చేయగలరు-

### అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

తేదీ 12 బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చౌటుప్పల్ సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరుపబడుతుందని అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ సభ్యులు సకాలంలో విచ్చేసి,సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



సంస్థాన్ నారాయణపురం (నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నారాయణపురం మండల బిజెపి నాయకులు ఆయన సొంత గృహంలో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్వేల్ మాజీ సర్పంచ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నరసింహ్మా గౌడ్,బిజెపి మాజీ మండల అధ్యక్షులు వంగరి రఘు,బిజెపి సీనియర్ నాయకులు గంట నరసింహ్మా,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెల్ల పరమేష్ కు జాతీయ బంగారు నంది అవార్డు ప్రధానం



రాజాపేట,జూన్11(నిజంచెపుతాం) రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త పేదలకు నిరంతరం సేవలందిస్తున్న జెల్ల పరమేష్ గౌడ్ కు జి. సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డు,ప్రశంసా పత్రం అందజేసి అభినందించి సత్కరించారు. మంగళవారం వివరాలు చెబుతూ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సత్కార సమావేశంలో ఆ సంస్థ జాతీయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వి. ఆర్. శ్రీనివాసరాజు జెల్ల పరమేష్ గౌడ్ కు అందజేశారు. అభినందిస్తూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్,అన్ని పార్టీల నాయకులు,పలువురు ఉద్యోగులు జెల్ల పరమేష్ ను అభినందించారు.

## జన్మదిన సందర్బంగా అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన కస్తూరి శ్రీ చరణ్..




సంస్థాన్ నారాయణపురం జూన్11 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల మండల కేంద్రం లచ్చమ్మ గూడం గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 4.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా అంగన్వాడీ భవనాన్ నిర్మించి నేడు కస్తూరి శ్రీ చరణ్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా అంగన్ వాడి సిబ్బంది,పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రజలు కలిసి కృతజ్ఞలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా కస్తూరి శ్రీ చరణ్ మాట్లాడుతూ 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినపుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకొని 7 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.పేదరికంతో ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దనే ఉద్దేశ్యంతోనే మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మన ఊరి బడులను మనమే బాగుపర్చుకోవాలని,తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం ఉంటుందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో మా ఫౌండేషన్ బాలికల విద్యపై,అంగన్ వాడి పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధా పెట్టమాన్నారు.శ్రీ చరణ్ చేతుల మీదగా అంగన్ వాడి పిల్లలకు ఆట వస్తువులు,గ్యాస్ స్టవ్,పప్పు కుక్కరు,బాలింతలు అంగన్ వాడి కేంద్రానికి వచ్చినపుడు వాళ్లకు ఇబ్బందులు కలగకుండా చైర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జె.అలివేలు,అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీలత,అంగన్వాడీ టీచర్ అలుగువెళ్లి నిరూప,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్,పంచాయతీ కార్యదర్శి,జె.జగన్,జక్కలి రాజు,ముత్తయ్య,జక్కలి విక్రమ్,కస్తూరి ఫౌండేషన్ సభ్యులు బోనగిరి దేవేందర్,మహేష్,నవీన్ రెడ్డి,శ్రీ రామకృష్ణ,నరేందర్ రెడ్డి, జహంగీర్,వీరమళ్ల కార్తీక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన మోటకొండూరు ఫోటోగ్రాఫర్స్ యునియన్

మోటకొండూరు: జూన్ 11(నిజం చెపుతాం)



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల ఫోటోగ్రాఫర్ పులిమేని లింగస్వామి పై జరిగిన దాడిని తోటి ఫోటోగ్రాఫర్లు తీవ్రంగా ఖండించారు. మోటకొండూరు మండల కేంద్రం లోని మంగళవారం ఫోటోగ్రాఫర్స్ యునియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోడే చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు తిరుమల్, ప్రధాన కార్యదర్శి మానెగల్ల విక్రమ్, అద్దమడుగు నాగరాజు, భూమండ్ల శివ కుమార్, బొజ్జ శంకర్,మానేగల్ల శశి తదితరులు ఉన్నారు.

## బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం)

"ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం" సందర్భంగా తేదీ 12-06-2024 బుధవారం ఉదయం 09 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం,యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆద్వర్యంలో "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వఅధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు,వివిధ కర్మాగారాల యాజమాన్యాలు,ప్రజలు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం,బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.

## ఈ నెల 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం)

ఈ నెల 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను సిపిఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం ఆఫీసులో భూదాన్ పోచంపల్లి మండల,పట్టణ కమిటీల సంయుక్త సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షత జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వానకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం నేటికీ అందించ లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. భూదాన్ పోచంపల్లి మండలంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో నూటికి 99 మంది రైతులు దొడ్డు రకం వడ్లను పండిస్తారని రాష్ట్ర ప్రభుత్వమేమో సన్న రకాలకే బోనస్ ఇస్తామని అనడం కరెక్ట్ కాదని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నర్సింహ సూచించారు.అన్ని వ్యవసాయ మార్కెట్లలో రైతులకు సబ్సిడీల మీద అన్ని రకాల విత్తనాలు అందించాలని నర్సింహ కోరారు. జిల్లాలోని ముఖ్యమైన సిపిఎం కార్యకర్తలకు ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులు దానికి అనుగుణంగా తీసుకోబోయే పోరాటాల గురించి కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయడానికి భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో 15,16 తేదీలలో క్లాసులు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య,పోతినేని సుదర్శన్,రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్,మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని నర్సింహ తెలియజేశారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి,పట్టణ కార్యదర్శి కోడె బాల్ నర్సింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మదు, మండల,పట్టణ కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య,నోముల కృష్ణారెడ్డి,కలుకూరి బిక్షపతి,గూడూరు కృష్ణారెడ్డి,గూడూరు రాంరెడ్డి,కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ వార్డులను సందర్శించి ప్రజల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 11(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీ 1వ వార్డు, 15వ వార్డు, పర్యటన చేసి వివిధ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం అక్కడి సమస్యలో భాగంగా రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ కు సంబంధించిన సమస్యపై ఎమ్మెల్యేకు స్థానికులు వివరించి చెప్పడం జరిగింది. దీనికి వారు స్పందించి తక్షణమే అధికార సమక్షంలో వారు సమస్యను పరిష్కరిస్తాము అని తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా గత ప్రభుత్వం తూతూ మంత్రంగా ఏదో మేం చేస్తాం అన్నట్టుగా చిన్న మోరి ప్రహరీ గోడ లాగా కట్టి చేతులు దులుపుకున్నారు. అర్బన్ కాలనీ వాసులకు రైల్వే గేట్ చాలా పెద్ద సమస్య అత్యవసర పరిస్థితుల్లో, ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు ఎలాంటి సదుపాయం లేక బాధపడుతున్నరు చికిత్స నిమిత్తం తాత్కాలిక అంబులెన్స్ వచ్చే విధంగా టు..వీలర్, త్రీ..వీలర్ మీద వెళ్లే విధంగా ఉంది. సమస్యను పరిష్కారం కొరకు ఎమ్మెల్యే అధికార బృందంతో మున్సిపల్ చైర్మన్ బృందంతో ముఖ్య సూచనలతో 24 లక్షల రూపాయల నిధులతో ఇట్టి పనులను వెంటనే అమలు చేయాలని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అలాగే పాత స్మశాన వాటిక డేడ్ అండ్ లైన్ మున్సిపల్ లేఅవుట్ ప్రకారం రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు స్థానిక యువజన నాయకులు,కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా బత్తుల విప్లవ్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని 16 వార్డులోని బత్తుల విప్లవ్ అభిమానులు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బత్తుల విప్లవ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.14 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, యువజన నాయకులు తొర్పునూరి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో బత్తుల విప్లవ్ కుమార్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.13వ వార్డు పద్మశాలి కాలనీలో బత్తుల విప్లవ్ అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.9,10 వ వార్డులో దేప రాజు,మలిగే మల్లేష్, ఎరుకల సాయి, బొంగు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బత్తుల విప్లవ్ ను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి విప్లవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ మాట్లాడుతూ.. నా జన్మదిన సందర్భంగా నా యొక్క అభిమానులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మునుముందు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్నత పదవులను బత్తుల విప్లవ్ అధిరోహించాలని అతని అభిమానులు కోరుకున్నారు.

## సంస్థాన్ నారాయణపురం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

చౌటుప్పల్ మండలం ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షులు- తోర్పునూరు సాయిలు గౌడ్



చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై సోమవారం రోజున జరిగిన దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ పై ఇలాంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు.అదేవిధంగా ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ లింగస్వామికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ చంద్రశేఖర్,చింతల గణేష్,మెట్టు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు కాటంరాజు గౌడ్, కోశాధికారి వనం రుషి,సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, కత్తుల ప్రవీణ్, కందగట్ల కృష్ణ, భీమనపల్లి బలరాం, పగడాల శంకర్, ఎంఎస్ఆర్ రవి, భారత మధు,పల్లెర్ల సుజిక్,మాధవాచారి, నాని,దేశ గొని రాజు, బొడిగె ప్రభాకర్, జాజుల రామకృష్ణ, నల్లంకి మహేష్, వంశీ,నిశాంత్,కత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల చేనేత సహకార సంఘంలో జరుగుతున్న అవినీతిపై చేనేత కార్మికులు మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా



చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించకుండా వారికి తెలిసిన వారికి మాత్రమే పని కల్పిస్తూ ఎవరికి తెలియకుండా కమిటీ సభ్యులు కొత్త ఆర్డర్ పారాలను నమోదు చేసుకోవడం జరిగిందని,చేనేత సహకార సంబంధించిన ఆస్తులను అమ్మటానికి ప్రయత్నిస్తున్నారని నిలదీస్తున్న కార్మికులపై దౌర్జన్యంగా అహంకారపురితంగా ప్రవర్తిస్తున్నారు.ఇట్టి అవినీతిని అరికట్టాలని చేనేత కార్మికులకు పని కల్పించాలని చేనేత వృత్తిపై ఉన్న కార్మికులకు నూతన ఆర్డర్ పారాలు ఇవ్వాలని కోరారు.

పొరపాట్లు జరుగుతున్నాయని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా వారు వచ్చేంత వరకు కూడా వేచి చూడకుండా వాటా దనాన్ని కట్టుకోవడం జరుగుతున్నదని చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతిని కట్టుకోవడానికి వీల్లేదని కార్మికులు అడగగా వారిపై కేసుల్ని నమోదు చేయడానికి సిద్ధమైనరన్నారు.ఈ కార్యక్రమంలో గోషిక స్వామి,గుర్రం నరసింహ, గోషిక బిక్షపతి,గోషిక రవి,గోషిక పురుషోత్తం,వనం ధనంజయ,సుంకి రవి,కర్నాటి జనార్ధన్, గోషిక నరసింహ, గోషిక భాస్కర్, జాల నారాయణ,గోషిక లక్ష్మయ్య,బత్ర సుదర్శన్,బాల్యం చంద్రయ్య,గోలి శ్రీనివాస్,గుర్రం మారయ్య,బడుగు కృష్ణ,కడవేరి శంకరయ్య, గోషిక నరహరి,గుర్రం వెంకటేశం,గోషిక భాస్కర్,అప్పం జనార్దన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



తిరుమలగిరి సాగర్ జూన్ 11( నిజం చెప్తాం న్యూస్) తిరుమలగిరి మండలం లోని డొక్కల బాయి తండా గ్రామం కు చెందిన ప్రమాద శంకర్ తండ్రి రెడ్య అనే నిరుపేద దళిత కుటుంబమునకు చెందిన ఆయన ఆవు ను పెంచుకుంటూ పాల ద్వారా వచ్చిన ఆదాయంతో తన కుటుంబం జీవనం సాగిస్తున్నది . రోజు మాదిరిగా మేతకు పోయిన గేదే బుధవారం నాడు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బుష్ వైర్ తాకి పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది . పాడి ఆవు విలువ 60 వేలు ఉంటుందని బాధితుడు. రోధిస్తూ తెలిపారు. తమ కుటుంబంను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు

## 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశం ఆకుల ధర్మయ్య అధ్యక్షతన కార్యాలయములో జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ ఈనెల 15 16 తేదీలలో భువనగిరి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ జిల్లా క్లాసులకు జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శులు,మండల కార్యవర్గ సభ్యులు,మున్సిపల్ కమిటీ సభ్యులు, కార్యదర్శి వర్గ సభ్యులు,శాఖ కార్యదర్శి తప్పకుండా రెండు రోజులు జరిగే క్లాసులకు హాజరుకావాలని, రాబోయే కాలంలో ఎన్నికలు పార్టీ నిర్మాణం పై జరిగే క్లాసులకు ప్రాధాన్యత ఇచ్చి చౌటుప్పల్ మరియు మున్సిపల్ నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, అవ్వరు రామేశ్వరి, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, నాయకులు దండ అరుణ్ కుమార్,బత్తుల దాసు,గోషిక కరుణాకర్, ఉష్కాగుల శీను,రమేష్,పాములపల్లి స్వామి,చికూరు ఈదయ్య,మూదాల రాములు,కంచర్ల స్వామి,బొమ్మకంటి కృష్ణ,ఎండి జానీ,సప్పిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతిపత్రం



చౌటుప్పల్,జూన్11 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల పరిధిలో ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటు చేసి అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.

## లారీ యజమానుల పై ఆర్థిక దోపిడీని అరికట్టాలి



సుర్వి దామోదర్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం జూన్11(నిజంచెపుతాం): ప్రభుత్వ గైడ్లెన్స్ ప్రకారం, ఆన్లైన్ ఇసుక పారదర్శకంగా నిర్వహించాలని,ఇసుక లారీల యజమానులపై జరిగే దాడులు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నాయని ,పూర్తిగా ఆర్థిక దోపిడీకి గురవుతున్న జీవితాలకు భద్రత కల్పించాలని సుర్వి దామోదర్ గౌడ్ అన్నారు.హైదరాబాదులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగాకలిసి లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు ఇసుక క్వారీలలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని,అనుమతులు ఉన్న లారీలపైన ఎలాంటి దాడులు లేకుండా ప్రభుత్వమే రక్షణ కల్పించాలని ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించే లారీ యజమానులకు, క్వారీలలో ఉన్న కాంట్రాక్టర్ %హా=హ్యూహా%,వలన, తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది అని అన్నారు.

## బీరా సాగుతో... నిత్య ఆదాయం... పచ్చతోరణం

**సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే భలే దిగుబడి అంటున్న... రైతులు**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 11 నిజం చెపుతాం

తోటలో కాయలు.. ఇంట్లో డబ్బులు.. బీర సాగు భలే బాగు, నిత్య ఆదాయం పచ్చతోరణం. సంప్రదాయ పంటలకు భిన్నంగా కొందరు రైతులు ఆధునిక పద్ధతుల్లో బీర సాగు చేసి మంచి లాభాలు సాధిస్తున్నారు. కూరగాయల సాగు రైతులకు ప్రతిరోజు ఆదాయం తెచ్చిపెడుతున్నది. వ్యాపారులు.. ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదించే అవకాశం కల్పిస్తున్నది. అలాంటి కూరగాయల పంటలలో బీరకాయ ముఖ్యమైంది.బీర సాగు తక్కువ సమయంలోనే పంట చేతికి వస్తుంది. అంతే కాకుండా ఈ కూరగాయకు మార్కెట్ లో సంవత్సరం పొడుగునా మంచి డిమాండ్ ఉంటుంది. పందిరి విధానంలో సాగు చేస్తూ సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే భారీ లాభాలు అందుకునే అవకాశం ఉంది. నాటిన మూడు వారాలకే కోతకు రావడం బీర పంట ప్రత్యేకత. కాయలను సులభంగా కోసి మార్కెట్ కు తరలించవచ్చు. ఎక్కువ మంది కూలీలు కూడా అవసరం లేదు. ప్రస్తుతం కిలో 40 నుంచి 50 రూపాయల వరకు రైతుల వద్ద నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. బీరకాయలను అట్ట పెట్టెల్లో జాగ్రత్తగా ప్యాక్ చేసి, వాహనాల ద్వారా మార్కెట్ కు తరలించి అధిక లాభాలు పొందవచ్చు అని రైతులు పేర్కొంటున్నారు... ఇంకెందుకు ఆలస్యం బీర సాగు వైపు చూద్దామా మరి...

## ఎన్నికల కోడు ముగియటంతో ప్రజా పాలన దరఖాస్తుల లోపాలు సవరణ



పెన్ పహాడ్ జూన్ 11 నిజం చెప్పుతాం:

పెన్ పహాడ్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్ ముగియటంతో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తు లోపాలను సవరణ కార్యక్రమము గురువారం ప్రారంభమైనది గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు కొరకు, ప్రజాపాలనలో సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 500 కు గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ కొరకు తప్పు ఒప్పులను సవరణ కార్యక్రమం జరుగుతున్నది సోమవారం మండలంలో వివిధ గ్రామాల ప్రజల సమస్యలను మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బంది పలు తప్పులున్న దరఖాస్తులను సవరణ చేసినారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పెడమర్తి సంపత్ కుమార్, టైపిస్టు ఏలేటి మహేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎండి ఒలియాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్‌పై దృష్టి సారించాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 11 (నిజం చెపుతాం)

వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఆయన నివాసంలో పతాంజలి కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. పంట కాపునకు వచ్చిన తరువాత ఏడాదిలో ఎకరానికి లక్ష వరకు లాభం రానుందని చెప్పారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని పతంజలి కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. 193 రూపాయలు ఉన్న మొక్కకు ?20 చొప్పున తీసుకొని 173 రూపాలు సబ్సిడీ ఇస్తుందన్నారు. డ్రిప్ సిస్టానికి ఎస్సీ ఎస్టీ వారికి 100% సబ్సిడీ ఇవ్వగా జీఎస్టీ మాత్రమే చెల్లించాలని తెలిపారు. బిసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 10% నగదుతో పాటు జిఎస్టి చెల్లించాలని, ఓసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 20% నగదు తో పాటు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు.ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఈ సమావేశంలో పతాంజలి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రమేష్, కర్ణాకర్, గుడ్ల వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు

- శివాలయంలో శివలింగానికి ఘటాభిషేకం
- గుండాలమ్మ తల్లికి బోనాల మహోత్సవం
- వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం
- 5000 మందితో సామూహిక అన్నదాన కార్యక్రమం





గరిడేపల్లి జోన్ 11(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో దేవాలయాలలో ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. 2022 జూన్ 4 జేష్ట శుక్ల పంచమి రోజు విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం ప్రతిష్టాపన జరిపిన దేవాలయాలలో నేటికీ తిథి ప్రకారం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న గుండాలమ్మ తల్లి దేవాలయంలో వేకువ జామున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోనాలు వండుకొని ఊరేగింపుగా భక్తి భావంతో, మేళతాళాలతో, డీజే చప్పులతో, కోలాట బృందాలతో, ప్రభ బండ్లతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చి బోనాలను సమర్పించినారు. స్థానిక శివాలయంలో ఘటాభిషేకం (శివలింగం, మూలవిరాట్ పూర్తిగా నీటిలో మునిగే విధంగా) నిర్వహించడం జరిగింది. ఈ ఘటాభిషేకానికి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి నీళ్ల బిందెలకు అలంకరణ చేసుకొని ఊరేగింపుగా వచ్చి అభిషేకం చేయడం జరిగింది. అనంతరం సాయిబాబా గుడి వద్ద ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం పైడిమర్రి ఫంక్షన్ హాల్ లో దాతల సహకారంతో సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 5000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది.

## పాఠశాలలకు ఉచిత దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**ఎం ఈ ఓ నకిరేకంటి రవి**




పెన్ పహాడ్ జూన్ 11 నిజం చెపుతాం:

మండల కేంద్రంలో వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేసిన మండల విద్యాధికారి నగరికంటి రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోట్ పుస్తకాలు సుమారు 15000 , టెక్స్ట్ పుస్తకాలు ఎనిమిది వేలు మొత్తం 23 వేల పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది ఆయన తెలిపినారు. బుధవారం రోజున పాఠశాలల పున ప్రారంభం రోజు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్లు విద్యా కమిటీ మెంబర్లు గ్రామంలో ఉన్న విద్యావేత్తలు పేరెంట్స్ సహకారంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫామ్ దుస్తులు అందించాలని పాఠశాలలో పున ప్రారంభం పండుగ వాతావరణం లో ప్రారంభించాలని తెలియజేయడం జరిగింది .ఈ పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్, పి శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి ,మేకల రాజశేఖర్, సీఆర్పీలు సైదయ్య, వహీద్ ,మరియు నాగు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

**మధ్యాహ్న భోజన సంగం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమ**




సూర్యాపేట టౌన్ జూన్ 11 నిజం చెపుతాం:

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు ఇవ్వలేదు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెంచిన 3000 ఇంతవరకు కార్మికులకు గౌరవ వేతనంగా ప్రకటించి ఇప్పటివరకు కొన్ని మండలాలలో ఇవ్వనటువంటి పరిస్థితి ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా ప్రభుత్వ అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనంగా ఇస్తామని ప్రకటించింది కానీ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా మళ్లీ పాఠశాలల్లో పిల్లలకు ఏం పెట్టి వండి పెట్టాలని కార్మికులు ఆవేదన పడుతున్నారు ఆహారలేమితో బాధపడుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం బాగా తోడ్పడుతుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి డ్రాప్ అవుట్ పాఠశాలలో చదువుకునే వారి సంఖ్య పెంచడానికి సామాజిక సమానత్వం కాపాడడానికి ఈ స్కీం బాగా తోడ్పడుతుందని ఈ స్కీం లను బలోపేతం చేయాలి అధికంగా నిధులు కేటాయించాలని మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే వారిలో 98 శాతం మంది మహిళలు సామాజికంగా వెనుకబడిన మరియు అట్టడుగు వర్గాలకు చెందిన వారే వీరికి ఎలాంటి సాంఘిక భద్రత లేదు ఇచ్చే గౌరవ వేతనం పది నెలలకు మాత్రమే ఇస్తుంది వంటకు కావలసిన మౌలిక వసతులు కల్పించకుండా పథకం నీరుగారిచే విధంగా చేస్తున్నారు గుడ్లకు అదనపు బడ్జెట్ ఇవ్వాలని కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలని భీమా పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అవసరమైన గ్యాస్ను ఉచితంగా ఇవ్వాలి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టలు కొట్టే పని ప్రభుత్వాలు చేయొద్దని మధ్యాహ్న భోజన కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26000 పెంచాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో మళ్లీ అప్పులు తెచ్చి పిల్లలకు వండి పెట్టాలని చెప్పడం విడ్డూరంగా ఉందని పెంచిన 10000 వేతనం ఇవ్వడానికి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే మధ్యాహ్న భోజన కార్మికులను నెల నెల బిల్లులు ఇవ్వాలని నెల నెల వేతనాలు ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కే వరలక్ష్మి సంకోజు గీత తిరుపతమ్మ జిల్లా నాయకులు ఉప్పమ్మ దాసు రుద్రమ్మ మంగమ్మ సరస్వతి పిట్టల నాగమణి రామలక్ష్మి ఇంకా 80 మందితో ఈ పాఠశాలను నిర్వహించారు.

## ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



పెన్ పహాడ్ జూన్ 11 నిజం చెబుతాం:

ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా నాయకులు చెరుకుపల్లి నాగార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు ఫోటోగ్రాఫర్లు జీవనం వెళ్లక వృత్తిపరంగా సీజన్లో చేసుకొని జీవనం గడుపుతున్నారు ప్రస్తుత పిల్లల బడి ఫీజులతో తో ఇంటికిరాయిలతో కుటుంబ ఖర్చులతో జీవనం భారమైందని ప్రభుత్వం నుండి ఫోటోగ్రాఫర్లకు జీవనం కొరకు వృత్తిపరమైన లోన్లు ఇచ్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లను ఆదుకోవాలని ఆయన కోరినారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

మోతె జూన్ 11( నిజం చెపుతాం )



మండల కేంద్రంలో జూనియర్ కళాశాల తో పాటు దానికి అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని %ూణూఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజు ఓ ప్రకటనలో తెలిపారు స్థానిక విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తమ గౌరవం కాపాడుకొవాలని ప్రజల మెప్పు పొందే విధంగా ఉండాలి తప్ప ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా నయవంచన చేసే విధంగా ఉండొద్దని వారు కోరారు ఈ మండలంలో ఇన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా కూడా పై చదువులకు వెళ్లేందుకు ఇంటర్మీడియట్ చదువును అభ్యసించేందుకు జూనియర్ కళాశాల లేకపోవడం ఈ మండల విద్యార్థులకు నిత్య ఆవేదనతో బాధాను వ్యక్తం చేస్తున్నారని అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఆదుకొని అత్యంత విద్యావంతులుగా చేసే ప్రయత్నం లో ప్రభుత్వం ఉండాలని విద్యారంగం లో అభివృద్ధిలో వెనకడుగులో ఉన్న మోతె మండల కేంద్రంలో జూనియర్ కళాశాల తో పాటు దానికి అనుబంధ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు

# అగ్నిప్రమాదం లో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



మోతె జూన్ 11( నిజం చెపుతాం )

మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన పడిశాల సువార్త ఇల్లు సోమవారం కరెంట్ ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడం జరిగింది అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 5000 %శ్రీ% ఆర్థిక సహాయం చేసి ఫోన్ ద్వార కరెంట్ అధికారులతో మాట్లాడటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు మేధరమట్ల వెంకటనారయణ, మాజీ సర్పంచ్ లు, గుడిపూడి వెంకటేశ్వర రావు , దున్నపోతుల ఆదినారయణ , గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ లు రెడ్డిమాళ్ళ సత్యం , ఏలూరి సత్యనారాయణ ,అలకుంట ముత్తయ్య , దున్నపోతుల వీరమల్లు , దున్నపోతుల అంజయ్య , తుపాకుల నాగేశ్వరరావు , రెడ్డిమళ్ళ రాజు, దున్నపోతుల రవి , దున్నపోతుల వెంకన్న , కొలికపంగు వీరయ్య , అలకుంట యల్లయ్య , పడిశాలబాబు , నాగరాజు , గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాల ముద్దు




కోదాడ,జూన్11(నిజం చెపుతాం)

కోదాడ పట్టణ పరిధిలో గల బండ పాలెం(తమ్మర) గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లోకేష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి టీచర్ ఎస్ కే జాన్ బి ఆశా కార్యకర్త తోళ్ళ కవిత, మరియు గ్రామ పెద్దలు వెన్నబోయిన సూరయ్య ఎస్కే మీరా, దంతాల పెద్ద వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను కలిసిన లీలాకృష్ణ , ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట: జూన్ 11 (నిజం చెపుతాం న్యూస్)

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి, రాష్ట్ర రాజకీయాల్లో కనీ విని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని జనసేనపార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన వేగుళ్ళ జోగేశ్వరరావు కి ఆయన అభినందలు తెలిపారు. కూటమి అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించిన వేగుళ్ళ లీలాకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# నీట్ యూజీ 2024 పరీక్ష రద్దుచేయకుంటే బిజెపి ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం....

**ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర.**




ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం) నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే బిజెపి ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్నం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూఈనెల 4 న విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయి అని, 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎన్.టి.ఎ) ప్రకటించింది అని తెలిపారు. ఇందులో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం అని తెలిపారు. అదేవిధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించడం జరిగిందని, నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది నీ తెలిపారు. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలి అని తెలిపారు. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలలో స్పష్టంగా వెల్లడవుతోందని తెలిపారు. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఎ డొల్లతనాన్ని ప్రత్యక్షంగా తెలియజేస్తుంది అని తెలిపారు.

పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కల్పిస్తామని, అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించింది అని, కానీ దేని ఆధారంగా, ఏ మెథడ్ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు అని మండిపడ్డారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారు? పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన కు గురవుతున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం కాదా అని వారు ప్రశ్నించారు. ఇది భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ మారిందని తెలిపారు. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయిందని, ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయి అని మండిపడ్డారు. గత సంవత్సరం సి.యు.ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైనది కాదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ పరీక్షలను సెంట్రలైజేషన్ చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ)ను తీసుకొని వచ్చిందని, ఇది నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగం అని,దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నా రణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే నని,దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దుచేసి, తిరిగి నిర్వహించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.లేనిపక్షంలో నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఎం.పి, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్, నాయకులు మోహిత్, చంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు

# జనసేన ఘనవిజయం పట్ల శుభాకాంక్షలు తెలిపిన చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రములో మునిపెన్నడూ లేని విధంగా జనసేన పార్టీ ఇరవై ఒక్క సీట్లకు గాను 21 సీట్లు నూరు శాతంతో స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించడం పట్ల జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా మంగళగిరికి వెళ్లి, అక్కడ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ను కలసి,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ని



సంవత్సరాల చరిత్రలో పోటీ చేసిన సీట్లలో నూరు శాతం విజయం సాధించడం పవన్ కళ్యాణ్ కి సాధ్యమైందని, రాజకీయ చరిత్రలో ఇది ఒక కీలకమని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధి దిశలో నడిపేందుకు పవన్ కళ్యాణ్ విశేష కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజల మన్ననలు తప్పక పొందుతారని తెలిపారు. అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి కష్టాన్ని కూడా లెక్క చేయకుండా ఇంతటి మెజార్టీ ఇవ్వడం నేను మరచిపోలేని ఘటన అని వారు వర్ణించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## సత్య కుమార్ గెలుపు చరిత్రలో ఒక కీలకమైనది. బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి



ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం) ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలవడం రాజకీయ చరిత్రలో ఒక మరుపురాని సంఘటన అని, చరిత్రలో ఒక కీలకమైనదిగా బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విజయవాడలోని సత్య కుమార్ యాదవ్ స్వగృహంలో వారు స్వయంగా కలిసి, పుష్పగుచ్చాన్ని ఇచ్చి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే నియోజకవర్గ ప్రజలు ఎన్నో కష్టాలను ఎదురుకోవడం జరిగిందని, నేడు ఆ సమస్యలకు పరిష్కారం సత్య కుమార్ ద్వారానే జరుగుతుందని తెలిపారు. ఒక బీసీ అభ్యర్థి 56 సంవత్సరాల తర్వాత ధర్మవరంలో ఎమ్మెల్యే కావడం నిజంగా అదృష్టమన్నారు. వారి వెంట ప్రజల సమస్యల కొరకై తాను ఎల్లప్పుడూ ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాబోవు వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీడీవో రాజ్ మనోజ్**



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

మండల కేంద్రం కడియం మండల పరిషత్ కార్యాలయం లో కలెక్టర్ మాధవీలత ఆదేశాలతో మండలంలో వివిధ డిపార్ట్మెంటులకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఎంపిడిఓ రాజ్ మనోజ్ రాబోవు వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నదీ తీర ప్రాంతాలైన పొట్టిలంక, కడియపులంక, వేమగిరి గ్రామాలలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, ముంపు ప్రాంతాలలో ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన మేరకు ఇసుక బస్తాలు ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారికి సూచించారు. కడియం ఆవ నందు 1100 ఎకరాలు డ్రైనేజీ ప్రాబ్లం వల్ల ముంపుకు గురవుతున్నాయని కావున, బిక్కవోలు ఇరిగేషన్ అధికారితో సంప్రదించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ ఆఫీసర్ కు సూచించారు. అలాగే అధిక వర్షాలు మరియు వరదలు వలన డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన అవగాహన ప్రజల్లో కల్పించి ముందుగా అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మరియు డాగ్, వైట్ స్నేక్ బైట్ మందులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ డిపార్ట్మెంట్ వారికి సూచించారు. అధిక వర్షాల వల్ల రహదారులు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరియు సిహెచ్ సి , ఎంపీడీవో ఆఫీస్ ల ముందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేశారు. కాలవల్లోనూ మరియు డ్రైనేజీల్లోనూ చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అలాగే దోమలు, కీటకాలు ప్రబలకుండా రసాయన మందులు స్ప్రే చేయాలని శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ జరపాలని ఇ ఓ పి ఆర్ డి అధికారికి సూచించారు. చిన్నపిల్లలు ఉండే అంగన్వాడి సెంటర్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారి సూచించారు. పాఠశాలలకు టీసీ,ఎస్సీ మరియు మార్క్స్ లిస్ట్ గురించి వచ్చే విద్యార్థులకు సర్టిఫికెట్లన్నీ ఒకేసారి ఇవ్వాలన్నారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండాలని అలాగే మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి సూచించారు. అధిక వర్షాలు, వరదల వల్ల పశువులకు వచ్చే రోగాలకు అవసరమైన మందులు వెటర్నిటీ హాస్పటల్ అందుబాటులో ఉంచుకోవాలని వెటర్నరీ వైద్యునికి సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగు మరియు టైఫాయిడ్ జ్వరాలు అధికంగా ఉన్నచోట నీటి నాణ్యత పరీక్షలు జరిపించవలెనని రూరల్ వాటర్ సప్లై %ు% శానిటేషన్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేశారు.

## బాల్య వివాహాల వల్ల అనర్థాలే అధికంగా ఉంటాయి... ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి




ధర్మవరం జూన్ 11 (నిజం చెపుతాం,) బాల్య వివాహాల వల్ల అనర్థాలే అధికంగా ఉంటాయని బాల్య వివాహాల రహిత రెవెన్యూ డివిజన్ గా ధర్మవరం మార్చుకోవాలని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో ధర్మవరం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల్యవివాహాల నియమ నిబంధనలు, బాలలపై లైంగిక దాడుల నిరోధక చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డు అడ్మిన్లు వార్డ్ వీఆర్వోలు మహిళా పోలీసులకు, రూరల్ పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉందని, ఇందుకు అధికారుల యొక్క కృషి కూడా ఎంతో అవసరమని తెలిపారు. బాల్య వివాహాల నిరోధించడం అన్ని ప్రభుత్వ విభాగాల బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను నిలుపుదల చేయడంలో తమ వంతు కృషి చేయాలని తెలిపారు. అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, బాలిక చదువుకుంటే ఆ కుటుంబం అంతా మంచి వెలుగులో ఉంటుందని తెలిపారు. బాలల హక్కులను కాపాడుతూ, బాలల అభివృద్ధికి, మనం ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని తెలిపారు. అంతేకాకుండా అధికారులందరినీ గ్రూపులుగా విభజించి బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలను నిలుపుదల చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా గ్రూప్ ప్రజెంటేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి ,డిసిపిఓ మహేష్, పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి ,ఎక్స్టెన్షన్ అధికారులు శాంతి కుమారి, కౌసల్య, ధర్మవరం తో పాటు జిల్లా బాలల పరిరక్షణ సమితి సిబ్బంది ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది రూరల్ పరిధిలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, టిడిపి శ్రేణులు



ధర్మవరం జూలై 11 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈనెల 12వ తేదీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్ల ను ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తో పాటు టిడిపి శ్రేణులు పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లను నిర్వహించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని గొప్ప విజయాన్ని ఎన్డీఏ కూటమి సాధించిందని, ఈ విజయం ఒక మలుపురాణి ఘటన అని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల కోసం, వారి కష్టాలను తీర్చేందుకు, చివరకు జైలు కూడా వెళ్లడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుని మానసికంగా హింసించినా కూడా, రాష్ట్ర ప్రజల కోసం ఎదురింటి గొప్ప విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. అటువంటి నారా చంద్రబాబునాయుడు యొక్క ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారములు ఈ క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, ఎల్. నరేంద్ర చౌదరి, ఫణికుమార్, నాగురు హుస్సేన్, తలారి చంద్రమోహన్ బాబు, రాంపురం శీన, గంగారపు రవి, మేకల రామాంజనేయులు, వాల్మీకి, అశోక్, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి సాటి మిత్రుల సహకారం



ధర్మపురి నియోజకవర్గం :జూన్ 11(నిజం చెపుతాం) గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన పుట్ట మధు గత నెలలో రొడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబానికి అండగా సాటి పదవ తరగతి మరియు ఇంటర్ మిత్రులు 1,00,000/ ఒక్క లక్ష రూపాయలు వారి కుటుంబానికి అందజేసి వారికి అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బోడ్ల గంగాధర్, శ్యామ్, సంజీవ్, దినేష్, నరేష్, గంగాధర్, రాజశేఖర్, అనిల్, నవీన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండలం కొత్తపెల్లి గ్రామంలోని మ్యాదరి కండి చెరువును పరిశీలించిన ప్రభుత్వ విప్



ధర్మపురి నియోజకవర్గం :జూన్ 11(నిజం చెపుతాం ) ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వారు మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ కి అనుసంధానంగా ఉన్న మ్యాదరి కండి చేరును ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, దీనికి ఇప్పటికే గత ప్రభుత్వంలో 16 కోట్లు మంజూరు చేయడం జరిగిందని,6 కోట్ల రూపాయల మేర పనులు పూర్తి చేయడం జరిగిందని,దీని కింద దాదాపు 185 నుండి 200 ఎకరాల వరకు సాగు నీరు అంది రైతులకు మేలు జరుగుతుందని,ఇటీవల ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారిని కలిసినప్పుడు ధర్మపురి నియోజక వర్గ ప్రాంత సాగు,త్రాగు నీరు విషయం గురించి చర్చించడం జరిగిందనీ,వారు కూడా సానుకూలంగా స్పందించి ధర్మపురి నియోజకవర్గ ప్రాంతంలో సాగు,త్రాగు నీరు అందించే విషయంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ,గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల తలపున గోదావరి ఉన్న,మేడారం రిజర్వాయర్ ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి సాగు,త్రాగు నీరు అందలేదని,పత్తిపాక రిజర్వాయర్ కాలువ మరియు మ్యాదరి కండి చెరువు లకు సంబందించిన మిగులు నిధుల విడుదల గురించి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ కలిసి వారికి వివరిస్తామని, పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు విషయంలో కూడా తన వంతు కృషి చేసి వెల్గటూర్,ధర్మారం మండల రైతాంగానికి సాగు నీరు అందిస్తామని,అదే విధంగా రాళ్ల వాగును కూడా త్వరలోనే పూర్తి చేసి ధర్మపురి రైతాంగానికి కూడా సాగు నీరు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవద్దు,అమ్మవద్దు

**- అనుమతులకు విరుద్ధంగా భావనలను నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బి.తిరుపతి**



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం): జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఉన్న వెంచార్లలో ప్లాట్లను అమ్మ వద్దని, అలాగే పట్టణ ప్రజలు కొనవద్దని అన్నారు. ఒకవేళ కొని వియాల్టీ నెంబర్ గానీ ఇంటి నెంబర్ గానీ కేటాయించరాదని అలాగే పట్టణంలో భవన నిర్మాణలు చేపడుతున్న ఇంటి యజమానులు ఏ విధంగా పర్మిషన్ ఉంటే అదేవిధంగా నిర్మాణాలు చేపట్టాలని ఒక వెళ్ళ అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి విలేకరుల సమావేశంలో తెలిపారు.

## హొటల లో, బేకరిల్లో పరిశుభ్రత పాటించాలి

**- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం)జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలో గల స్వీట్ హౌమ్, బేకరీలు, హొటల్స్ లలో తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత పాటించని యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హౌమ్ లు, బేకరీలు, హొటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని మరియు నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.పరిశుభ్రత పాటించలేని పక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు భారీ మొత్తంలో జరిమానాలు విధించడం తోపాటు చట్ట ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం )నారాయణఖేడ్ మండల పరిషత్ లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న శాసన సభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిలి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి నిబద్ధత తో పని చేయాలని ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు రాకూడదని అన్నారు . 5 సంవత్సరలు పూర్తి చేసుకున్న ఎంపీటీసీ లకు అభినందనలు తెలిపారు సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను : కొనుగోలు కేంద్రాల్లో చాలా అవకతవకలు నా దృష్టి కి వచ్చాయి , జేసీ గారు ఒక ఏ. ఈ. ఓ ని సస్పెండ్ కూడా చేసారు , కొంత మంది అధికారుల పాత్ర ఉందని మొన్న జరిగిన వాటిపై క్రాస్ వెరిఫికేషన్ చేయిస్తా ఎలాంటి అవకతవకలు కనపడ్డ స్ట్రిక్ట్ యాక్షన్ తీయకుంటున్నానని అన్నారు , తిండి పెట్టె రైతు ని మోసం చేయడం మహా పాపం అని అన్నారు ,దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలా హాజరు , కూలి డబ్బుల విషయంబుమరియు లేబర్ కార్డ్ లేని వాళ్ళు పని చేయడం వంటివి చాలా జరుగుతున్నాయి వాటి ని సరి చేసుకోవాలి , మరియు మొక్కల పెంపకం వాటి పై రాయితీ లా గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించాలని ఆదేశించారు.విద్యుత్ శాఖలో : జీరో బిల్లుల చాలా మందికి అవలేదని దానిపై దృష్టి పెట్టాలని అన్నారు విద్యుత్ సిబ్బంది సరిగా పనిచేయడం లేదు , మీ సిబ్బంది తో ఒక రివ్యూ మీటింగ్ పెడతా నాని ,జనాలు చాలా ఇబ్బంది పడుతున్నారు కాంట్రాక్టర్స్ కూడా చాలా అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు ఎస్టిమేషన్ విషయం లో కూడా చాలా అవకతవకలు అవుతున్నాయి ,డబ్బులు ఇస్తేనే పని తొందరగా అయే పరిస్తుతులు ఉన్నాయి. ప్రతి రికార్డు ను నా దగ్గరికి తీసుకురావాలని దాన్ని పరిశీలించిన తరువాత మాట్లాడుతనాని అన్నారు మా ముఖ్యమంత్రి గారు కరెంట్ సమస్య లేదని అంటుంటే ఇక్కడ మాత్రం కరెంట్ కట్లు బాగా అవుతున్నాయి దీని వల్ల మా ప్రభుత్వానికి మరియు నాకు చెడ్డ పేరు ఒస్తుందాని దాన్ని మీరు కచ్చితంగా దానిపై దృష్టి పెట్టాలని మళ్ళీ రిపీట్ కావొద్దని ఆదేశించారు గత ప్రభుత్వంలో నా నియోజకవర్గానికి డబ్బులు ఉండగా కూడా ఎందుకు ఒక్క పని చేయలేదని , బైఫరికేషన్ ఎందుకు చేయలేదని అన్నారు , ఇప్పుడు ఆ రిపోర్ట్స్ ఇవ్వండి నేను ప్రత్యేకంగా తీసుకుని వెళ్తానని అన్నారు , ఇక పై ఎలాంటి సమస్య రావద్దని అన్నారు విద్య వ్యవస్థ లో ప్రతి స్కూల్ ని వెరిఫై చేసి ఖాళీలు మరియు రిక్విర్మెంట్ ఎక్కడ ఉంటే అవసరం ఉన్న స్కూళ్లలో మనం టీచర్ల కొరత లేకుండా చూద్దాం అని అన్నారు నా ప్రథమ లక్ష్యం విద్య అని అన్నారు , గత ప్రభుత్వంలో పుస్తకాలు , యూనిఫామ్ లు చాలా లెట్ గా వస్తుండేనాని కానీ మా ప్రభుత్వం వచ్చాక అడ్వాన్స్ గా వచ్చాయని అది మా ప్రభుత్వ విధానానికి నిదర్శనం అని అన్నారు .మధ్యన భోజనం పై కూడా దృష్టి పెట్టాలని , మెనూ ని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని అన్నారు .ఆర్ డబ్ల్యూ బి శాఖ : అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయాలని , కొన్ని పాఠశాలలు మన ఊరు మన బడి కారణంగా కొన్ని పాఠశాలలకు రాలేదని అన్నారు నేను రాకముందు గత ఎమ్మెల్యే నిధులు లేకుండానే పనుల ప్రతిపధన పంపడం జరిగింది , దాని వల్ల పనులు చేసినవాలు చాలా ఇబ్బంది పడ్డారు . అన్ని సక్రమంగా జరగాలని అన్నారు ఆర్ డబ్ల్యూ యెస్ : మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎక్కడ లీకేజీ ఉన్న దాన్ని తొందరగా రిపేర్ చేయాలని అన్నారు ..గ్రామాల్లో ట్యాంక్ లను చెక్ చేస్తూ ఉండాలని ఆదేశించారు రెవెన్యూ శాఖ : నా దృష్టికి సర్వే సమస్యలు చాలా వచ్చాయి అని , అడ్డగోలుగా వసూళ్లకు తెగబడ్డారని అన్నారు ఈ సమస్య పై తక్షణమే దృష్టి పెట్టాలని అన్నారు 6 %ూ% సమస్యలు చాలా పెండింగ్ ఉన్నాయి , ఎంత త్వరగా అయితే అంత త్వరగా పూర్తి చేయలని అన్నారు..కుల మరియు ఆదాయం ప్రతి సర్టిఫికెట్ లు చాలా డిలే చేస్తున్నారని ప్రతి దానికీ ఒక రేట్ నడుస్తానందని రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారుఐకేపీ: మిల్లెట్ యూనిట్ మొన్నే మొదలు పెట్టారు , తరువాత అది నడుస్తుందో లేదో అని అన్నారు , నేను ఆ మార్గం లో పోయిన ప్రతి సారి అది మూసివేసే ఉంటుంది ..మొదటగా ప్రజల్లో మిల్లెట్స్ ఫుడ్ గురించి అవగాహమా కల్పించాలని అన్నారు .వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్ కూడా నిరూపాయొగంగా ఉందని దానికి ఎమ్ కావాలో ఎమ్ చేయాలో నా దృష్టి కి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సాల్వ్ చేద్దాం అని అన్నారు ఆరోగ్య శాఖ : ఇప్పుడు వర్షాకాలం మొదలు అవుతుంది కాబట్టి చాలా వరకు వైరల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని సిబ్బంది సిద్ధంగా ఉండాలని అన్నారు ..కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులతో పాటు ఎంపీపీ చాందీ బాయ్ చౌహన్ , జడ్పీటీసీ లక్ష్మీ బాయి. ఎండీఓ ఎమ్ ఆర్ ఓ యెస్ ఐ ,ఎంపీటీసీ లు , అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న మాదారం యూకో బ్యాంక్ మేనేజర్

**- పెన్షన్లు, మహిళా సమాఖ్య లోన్ డబ్బులు హోల్డ్ లో పెడుతున్న బ్యాంక్ మేనేజర్.**

**- ఇదేమిటని అడిగిన రైతులపై దురుసు ప్రవర్తన చేస్తున్న మేనేజర్.**

ఊరుకొండ మండలం మాదారం గ్రామం జూన్ 11 జిల్లా ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ) :- నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం మాదారం బ్రాంచ్ యూకో బ్యాంక్ మేనేజర్ రైతులకు నిద్రలేని రాత్రి చేస్తున్నాడు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత నెల డిసెంబర్ 9వ తారీకు వరకు వ్యవసాయానికి సంబంధించిన క్రాపు లోన్లను తీసుకోమని చెప్పిన సంగతి పాటలకు తెలిసిందే.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర రైతాంగం వ్యవసాయానికి కావాల్సిన క్రాప్ లోన్లను తీసుకోవడం జరిగింది. ఏ బ్యాంకులో లేని విధంగా మాదారం యూకో బ్యాంకులో గ్రామ రైతులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తూ లోన్లు కట్టాల్సిందిగా రైతులపై ఒత్తిడి తెస్తున్నాడు యూకో బ్యాంక్ మాదారం మేనేజర్.గడచిన సంవత్సరంలో పంటలు పండక నానా ఇబ్బందులు పడుతూ కుటుంబాలు గడవడమే కష్టంగా మారిన తరుణంలో వారి కుటుంబాలను పస్తులతో గడుపుకుంటూ లోన్లు తీసుకున్న యూకో బ్యాంక్ మాదారం వారికి మిత్తిలు,బాకీలు చెల్లిస్తూ రైతుల వస్తున్నారు. రైతులు పంటలు పండలేని స్థితిలోనే బ్యాంకు వారికి చెల్లించాల్సిన బాకీలను ఎంతో కొంతమేర చెల్లిస్తూ వస్తున్నారు. అయినా కూడా మాదారం యూకో బ్యాంక్ మేనేజర్ రైతుల పాలిట ఎముడిలా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు.

**పెన్షన్ డబ్బులు, మహిళా సమాఖ్య డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు..**

పూట గడుపుకోలేని నిరుపేద వికలాంగులకు మరియు వితంతువులను,వృద్ధులను, ప్రభుత్వం చెల్లిస్తున్న పెన్షన్ డబ్బులు సైతం బ్యాంకు మేనేజర్ ఇవ్వకుండా పెన్షనర్లను ముపుతిప్పలు పెడుతున్నాడు. పెన్షన్లు డబ్బులు ఇవ్వకపోవడంతో మా పూట గడిచేది ఎలా అని ప్రతినెల పెన్షన్ కోసం ఎదురుచూసి పూట గడుపుకునే నిరుపేద వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాక బ్యాంకు నుండి రైతులకు నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.బ్యాంకు మేనేజర్ ఇలా ఇష్టరీతిన ప్రవర్తిస్తుండడంతో తాము ఎలా బ్రతికేది(కడుపు)నింపుకునేదని రైతులు పెన్షనర్లు ఆవేదన చెందుతున్నారు. యూకో బ్యాంక్ మేనేజర్ ని ఎదిరించి మాట్లాడే సాహసం ఏ నాయకుడు ఏ రైతు చేయలేకపోతున్నాడు.




**మహిళా సంఘం లోన్ డబ్బులు ఆపడం ఎందుకు?**

గ్రామాలలో మహిళా సమాఖ్య లోన్లు తీసుకునే మహిళలకు యూకో బ్యాంక్ మాదారం మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. వారి కుటుంబానికి సంబంధించిన వ్యక్తులకు యూకో బ్యాంకులో క్రాప్ లోన్ ఉండడంతో మహిళలకు ఇచ్చే లోన్లకు క్రాఫ్ లోన్లకు సంబంధం అంటగడుతూ వారికి లోన్లలో వచ్చే డబ్బులను ఆపుతున్నాడు. డబ్బులు ఆపడమే కాకుండా క్రాప్ లోన్స్ రెన్యువల్ పేరుతో మహిళా సమాఖ్య డబ్బులు క్రాఫ్ట్ లోన్లు జమ చేస్తున్నాడు. గత 15 రోజుల కిందట జీడిపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ సంఘం మహిళలు మాదారం యూకో బ్యాంకులో మహిళా సమాఖ్యలోని తీసుకున్నారు.వారి కుటుంబానికి సంబంధించిన లోన్ డబ్బులు ఇవ్వకుండా వారి కుటుంబానికి సంబంధించిన వారు బ్యాంకులో క్రాప్ లో తీసుకొనడంతో ఆ అప్పు కింద మహిళా సమాఖ్య డబ్బులను జమ చేసుకున్నాడు. ఇదేంటని ప్రశ్నించిన మహిళా సమాఖ్య మహిళల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేను ఇలాగే చేస్తాను, మహిళా సంఘం డబ్బులు క్రాప్ లోన్ కింద జమ చేసుకుంటాను మీరు ఎక్కడైనా చెప్పుకోండి అంటూ మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రాపు లను మాఫీ చేస్తామని బ్యాంకు అధికారులకు తెలియజేసిన కూడా మాదారం బ్యాంక్ మేనేజర్ రైతులను, పెన్షన్ తీసుకునే వారిని, మహిళా సమాఖ్య లోన్లు తీసుకునే వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి మాదారం యూకో బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోనిచో మాదారం యూకో బ్యాంకు ని ముట్టడించి ధర్నా చేస్తామని పలు గ్రామాల ప్రజలు తెలియజేశారు.

## భారత దేశంలో అత్యధిక వేతనం ఇచ్చే ప్రభుత్వ ఉద్యోగాలు ఇవే..

కల్వకుర్తి జూన్ 11 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-

**ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్(ఐఏఎస్)....**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతీ ఏడాది సివిల్స్ పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్ష రాయడానికి కనీస విద్యార్హత డిగ్రీ. ఈ ఎగ్జామ్‌ను క్లియర్ చేసి, ఐఏఎస్‌గా సెలెక్ట్ అయిన వారికి నెలకు మూల వేతనం రూ.56,100 వస్తుంది. దీనికి టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనం.

**ఇండియన్ పోలీస్ సర్వీస్(ఐపీఎస్)...**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతీ ఏడాది సివిల్స్ పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్ష రాయడానికి కనీస విద్యార్హత డిగ్రీ. ఈ ఎగ్జామ్‌ను క్లియర్ చేసి, ఐపీఎస్‌గా సెలెక్ట్ అయిన వారికి నెలకు మూల వేతనం రూ.56,100 వస్తుంది. దీనికి టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనం.

**ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్)....**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతీ ఏడాది సివిల్స్ పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్ష రాయడానికి కనీస విద్యార్హత డిగ్రీ. ఈ ఎగ్జామ్‌ను క్లియర్ చేసి, ఐఎఫ్ఎస్‌గా సెలెక్ట్ అయిన వారికి నెలకు మూల వేతనం రూ.60,000 వస్తుంది. దీనికి టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనం.

**ఇండియన్ ఫారిన్ సర్వీస్(ఐఎఫ్ఎస్)....**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతీ ఏడాది సివిల్స్ పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్ష రాయడానికి కనీస విద్యార్హత డిగ్రీ. ఈ ఎగ్జామ్‌ను క్లియర్ చేసి, ఐఎఫ్ఎస్‌గా సెలెక్ట్ అయిన వారికి నెలకు మూల వేతనం రూ.60,000 వస్తుంది. దీనికి టీఏ, డీఏ, హెఆర్ఏ,




అలవెన్స్‌లు అదనం.

**ఆర్బీఐ గ్రేడ్-బి....**

భారత కేంద్ర బ్యాంక్ అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే గ్రేడ్-బి పరీక్ష ఉత్తీర్ణత సాధించి సెలెక్ట్ అయిన వారు బ్యాంకింగ్ రంగంలో దూసుకెళ్లిపోవచ్చు. ఈ పరీక్షకు సంబంధిత డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి. ఒక్కసారి సెలెక్ట్ అయిన వారికి ఏడాదికి రూ.18 లక్షల వేతనం లభిస్తుంది. టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనంగా లభిస్తాయి.

**డిఫెన్స్ సర్వీస్...**

రక్షణ బలగాలల్లో నియామకాల కోసం డిఫెన్స్ సర్వీస్ ప్రతీ ఏడాది పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ పరీక్ష రాయడానికి ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఒకసారి సెలెక్ట్ అయితే నెలకు మూలవేతనం కింద రూ.68 వేలు అందుతుంది. ఈ వేతనానికి టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనం.

**ఇస్రో, డీఆర్‌డీఓ లో సైంటిస్ట్...**

భారత అంతరిక్ష సంస్థ, అలాగే డీఆర్‌డీఓ లో సైంటిస్ట్‌గా ఎంపికైన వారికి భారీగా వేతనాలు అందుతాయి. ఇందుకు సంబంధించిన పరీక్షలో ఉత్తీర్ణులవ్వాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు మూలవేతనం రూ.60 వేలదాకా వస్తుంది. ఇందుకు టీఏ, డీఏ, హెఆర్ఏ, అలవెన్స్‌లు అదనంగా లభిస్తాయి.

**ప్రభుత్వ లెక్చరర్స్...**

ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్స్ పోస్టులకు సంబంధించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పరీక్షలు నిర్వహిస్తాయి. ఇందులో సెలెక్ట్ అయిన వారికి నెలకు మూల వేతనం కింద రూ. 40 వేలు అందుతుంది. అలాగే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహించే నెట్ పరీక్షను కూడా క్లియర్ చేయాల్సి ఉంటుంది.

**ఎస్ఎస్‌సీ సీజీఎల్..**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రతీ ఏడాది సీజీఎల్ పరీక్ష నిర్వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లోని ఖాళీలను ఈ పరీక్ష ద్వారా భర్తీ చేస్తుంది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఈ పరీక్షలో సెలెక్ట్ అయిన వారికి మూలవేతనం కింద నెలకు రూ.45 వేలు అందుతుంది.

## వసతి గృహాల నిర్వహణపై వర్క్ షాప్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 11 (నిజం చెపుతాం) బీసీ వసతి గృహాలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బిసి కళాశాల వసతి గృహము నందు వసతి గృహ సంక్షేమ అధికారులకు, నాలుగవ తరగతి సిబ్బందికి వసతి గృహ నిర్వహణ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన వంటకాలను తయారు చేసే విధానాల పై తగు సూచనలు ఇచ్చారు. నాలుగవ తరగతి సిబ్బంది విద్యార్థులకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటులో ఉంది విద్యార్థుల ఆరోగ్య విషయములో బాగోగులు చూసుకుంటూ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారము అందించాలనిఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో వసతి గృహ నాలుగవ తరగతి సిబ్బంది మరియు వార్డెన్లు మసూద్, మాసూం, మైజొద్దిన్,మంజుల,రేణుక,ముస్తఫా , శివ లు పాల్గొన్నారు.

## తుంగతుర్తి బిక్షమాచారి దశదినకర్మ లో పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యం కన్వెన్షన్ నందు జరిగిన కీ%××% శే%××% తుంగతుర్తి భిక్షమాచారి దశదిన కర్మ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డిలి, కార్పొరేటర్లు కౌడే పోచయ్య,దొంతిరి హరిశంకర్ రెడ్డి,బీఆర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, శంకర్ రావు,సుధాకర్, సుమిత్ పాల్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా**



భద్రాచలం జూన్ 11 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల పాల్వంచ ఇల్లందు ఆస్పత్రులకు డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమని కనుబుద్ధి దేవా అన్నారు ఒక్కొక్క ఆసుపత్రికి ఐదు మిషన్లో చొప్పున 15 డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేస్తూ ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది గత ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి నోచుకోలేదు అభివృద్ధి లో జిల్లా వెనుక పడింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ని అభివృద్ధి లో ముందుకు తీసుకువెళ్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్కొక్క ఆసుపత్రికి 5 యూనిట్లో చొప్పున మూడు ఆసుపత్రులకు 15 యూనిట్లు ఏర్పాట్లు చేశారు ప్రభుత్వ పెద్దలను కలిసి దుమ్ముగూడెం మండలానికి కూడా డయాలసిస్ కేంద్రం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎను ముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లాలోని ఉన్న నియోజవర్గ ఎమ్మెల్యేలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కలప తరలింపులో ఫారెస్ట్ అధికారుల హస్తం ఉందా?

- **ఇంత పెద్ద మొత్తంలో కలప మాయం అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు?**
- **పట్టుబడతామని తెలిసే దొరికిపోయారా?**
- **ఫారెస్ట్ అధికారుల తీరుపై అనేక అనుమానాలు**

చర్ల జూన్(11 నిజం న్యూస్) చర్ల మండలంలో మంగళవారం ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న కలప తీవ్ర చర్చలకు దారితీస్తోంది.ప్రతిరోజు ఇలాంటి రీతిలోనే పెద్ద మొత్తంలో కలప చర్ల దాటిపోతుందన్న అరోపణలు ఉన్నాయి...ఇందులో కొందరు ఫారెస్ట్ అధికారుల హస్తం ఉన్నారనే అరోపణలు లేకపోలేదు...ఇక మంగళవారం ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న కలప విషయానికి వస్తే కొందరు వేసిన స్కెచ్ ఫెయిల్ అవ్వడంతోనే ఈ కలప ఫారెస్టు అధికారులకు చిక్కినట్లు తెలుస్తోంది...ఒకవేల నిజంగా ఫారెస్ట్ అధికారులు పథకం పన్ని పట్టుకున్నట్లైతే ప్రతిరోజు ఇదే తరహాలో కలప పెట్టుకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి...ఇంత పెద్ద కలపను ఎక్కడ నరికారు? ఏ బీట్లో నరికారు?ఎప్పుడు నరికారు?ఇంతకాలం ఈ కలపను ఎక్కడ ఉంచారు?ఫారెస్ట్ అధికారులా హస్తం ఏమైనా ఉందా ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫారెస్ట్ అధికారులు విధులు లినిర్వహిస్తున్నారా లేదా?

చర్ల మండలంలో మారుమూల గ్రామాల నుండి కలప పెద్ద మొత్తంలో తరలిపోతుందనేది బహిరంగా రహస్యం మే. ఇందులో కొందరి ఫారెస్ట్ సిబ్బంది పెద్దన్న పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది...కొందరు ఫారెస్ట్ అధికారులు కలప స్మగ్లర్లతో చేతులు కలిపి కోట్లు కొల్ల కొడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.చర్ల నలుమూలల నుండి కల్ప నరికిన ఆనవాళ్లు అనేకం కనిపిస్తూన్నప్పటికి ఫారెస్ట్ ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కానరాలేదు..ఇంకేముంది అటు ఉన్నత అధికారులు ఇటు స్థానిక అధికారులు నిర్లక్ష్యం కారణంగా కలప స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు...కొందరు వ్యక్తులు విలువైన టేకు సంపదను లూటీ చేసి కోట్ల కు పడగలెత్తుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి..ఇప్పటికైనా ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించి పట్టుకున్న కలపపై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని దానితోపాటు కలప స్మగ్లర్లతో చేతులు కలిపిన సిబ్బందిని గుర్తించి శాఖపరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు ..దీని పై రేంజ్ అధికారి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం లెనిన్ కాలని శివారులో టిప్పర్ పై తరలిస్తున్న టేకు కలప 264 టేకు చెక్కులు 4. ( సీఎం టి) వీటి విలువ 6. 50 లక్షల విలువ ఉంటుందని రేంజ్ అధికారి ఉపేందర్ తెలిపారు స్వాధీనం చేసుకున్న టేకు కలపను భద్రాచలం ఫారెస్ట్ కార్యాలయానికి తరలిచ్చినట్లు తెలిపారు....











## గ్రామపంచాయతీ లోని లింగాల కాలనీ గ్రామంలో సిఆర్.పిఎఫ్, పోలీస్ క్యాంప్ ఎదురు సందులో ఉన్న కరెంట్ స్తంభానికి ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలి

**- న్యూడెమోక్రసీ నేత కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్**



భద్రాచలం జూన్ 11 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీలోని లింగాల కాలనీ గ్రామంలో సిఆర్. పిఎఫ్ పోలీస్ క్యాంప్ ఎదురుగా ఉన్న సందులో కరెంటు స్తంభానికి ఒక ట్రాన్సురు నిర్మించబడి ఉన్నది అది వెంటనే తొలగించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది దీని ఉద్దేశించి చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ ఈ ట్రాన్స్ ఫార్మర్ స్తంభానికి కింది బాగానే ఉండడంతో చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులు అనేకమంది ప్రమాదానికి గురి అయ్యే పరిస్థితి ఉంది ఇది రహదారి కావడంతో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్న క్రమంలో అలసిపోయి పట్టుకుంటే కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉన్నది కావున విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఈ యొక్క కింది భాగాన ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ని తొలగించి వేరే దగ్గర నిర్మించవలసిందిగా కోరుతున్నాం లేనియెడల అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని వారు కోరారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క మండల నాయకురాలు బొర్ర సమ్మక్క రామలక్ష్మి నాగమణి ఇర్ప వెంకటేష్ కణితి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ లను సన్మానించిన శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలా పరిదిలోని ఎంపీటీసీ ల పధివి కాలం ముగియడం తో వారిని గౌరవ ప్రధానంగా సన్మానించిన గౌరవ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ 5 ఏళ్ళు మీ సేవలు అభినందనీయం అని మీరు ఇలాగే ప్రజల్లో ఉండి గ్రామ అభివ్రుదిలో భాగంగా ఉండలాని అన్నారు ,వలతో పాటు ఎంపీపీ గారిని జడ్పీటీసీ గారిని మరియు మండల స్థాయి అధికారులకు మరియు ఎంపీడీఓ సిబ్బంది ని కూడా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో ఎంపీపీ చాందీ బాయి , జడ్పీటీసీ లక్ష్మీ బాయి ఎంపీటీసీ లు , అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ వెరిపోతుల ప్రభుదాస్, ఎమ్మెల్యే సొంత నిధులతోమౌలిక వసతులు ఏర్పాటు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన సొంత నిధులతో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలకు సంబంధించి చాలా రోజులుగా మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక చొరవ తీసుకొని మంగళవారం ఈ పాఠశాలను సందర్శించడం జరిగిందని విద్యార్థులకు కావలసిన మౌలిక వస్తువుల దృష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేస్తూ అలాగే ఇతర అవసరాల కోసం కూడా కృషి చేస్తానని విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, సాయికుమార్, నవీన్ గౌడ్, పూస రమేష్, శేఖర్ గౌడ్, నరసింహ, నిసార్ అహ్మద్ గోరి మరియు స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన చక్రి పురం లక్ష్మి ప్రైడ్ నూతన కార్యవర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన చక్రి పురం లక్ష్మి ప్రైడ్ నూతన కార్యవర్గం సభ్యులు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ అభివృద్ధి కి సహకరించాలని ఎమ్మెల్యే ని కోరగా వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అద్యకుడు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ గౌడ్, నర్సింహా రెడ్డి వీరేశం ముత్యాలు, వైకుంఠం, విజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోనబోయిన ట్రస్ట్ ద్వారా వీల్ చైర్ బహుకరణ



పెనుబల్లి, జూన్ 11(నిజం చెపుతాం )అంగవైకల్యంగల యవకుడికిమంగళవారం జోనే బోయిన ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందించడం జరిగింది, పెనుబల్లి గ్రామంలో మామిడి తోటలో నివసిస్తున్నటువంటి గోపి అనే యువకుడికి,పుట్టుక నుంచి పోలియోతో గత 24 సంవత్సరాలుగా అంగవైకల్యంతో ఇబ్బంది పడుతూ ఉన్నాడు. ఇబ్బందిని చూసి సిపిఎం సిఐటియు హమాలి వర్కర్స్ యూనియన్ జోనబోయిన ట్రస్ట్ వారితో సంప్రదించి రూ.7000 రూపాయలు విలువచేసే వీల్ చైర్ ని ఇవ్వటం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ ఇలాంటి అంగవైకల్యంతో బాధపడుతున్నటువంటి వారిని ఆదుకోవడంలో జోనబోయిన ట్రస్ట్ వారు ముందుంటున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఇలాంటి వారిని ప్రభుత్వం కూడా ఆదుకొని అంగవైకల్యం ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కలకోట అప్పారావు, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిద్దె స్వామి, నాగయ్య, రాములు మల్లెల వెంకటేశ్వరరావు, మోదుగుమ్మడి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

**- మొద్దు లచ్చి రెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్) మంగళవారం జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పంకజ ను మర్యాదపూర్వకంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, పార్కు, కాలనీ సంక్షేమ సంఘం భవనాలు, వీధి దీపాలు ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.

## యువకార్యకర్త నుంచి కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి

**- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్)తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి రెండవసారి కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దిల్లీలో వారిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులు గోంగల్ల బాలేష్ తో కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## నల్ల బ్యాడ్జీలతో ఏఈఓ ల నిరసన



లోకేశ్వరం జూన్ 11 (నిజం చెపుతాం) మహబూబాబాద్ జిల్లాలో ముగ్గురు ఏఈఓ లను అన్యాయంగా విధుల నుండి తొలగించడానికి నిరసిస్తూ మంగళవారం ముధోల్ డివిజన్ ఏఈఓ లు లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఏఈఓ ల సస్పెన్షన్ పై సమగ్ర విచారణ జరిపి ఏఈఓ ల సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గణేష్ మరియు ఏఈఓ లు ఉన్నారు.

## ఉత్తుత్తి మహిళా సంఘం ఏర్పాటు చేసి లక్షల రూపాయల రుణాలు పొందిన ఆర్పీ పై కలెక్టర్ కు పిర్యాదు



యుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్,
జగిత్యాల గారికి వ్రాయునది

ఆర్యా!

విషయం:- కోరుట్ల లో మహిళ పొదుపు సంఘాల పేరిట ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని రాజేశ్వరి 1 ఒక పొదుపు సంఘాన్ని సృష్టించి 9 లక్షల లోన్ ఇచ్చిన హెచ్ డి ఎఫ్ బ్యాంక్ కోరుట్ల& బ్యాంక్ ఉద్యోగుల పై కారణమైన ఆర్పీ ల సంఘం నాయకురాలు ఆ మారుపాక అనిత (ఆర్పీ అనిత) పై కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిన 10 నెలలుగా ఈ కేసు విచారణ జరుగుతూనే ఉన్నది.కానీ ఎలాంటి అప్రూవల్ లేని సంతకాన్ని ఫోర్జరీ చేసి లోన్ తీసుకున్నా ఆర్పీ అనిత మమ్మల్ని దబాయిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నా ఆమెపై చర్యలు తీసుకునే విషయం

నా మనవి ఏమనగా నేను చిట్యాల సుకన్య భర్త:చిట్యాల సాయికృష్ణ (30) కోరు నివాసురాలను. నేను ఎలాంటి లోన్ కు కి ధరకాస్తూ చేసుకోలేదు కానీ పట్టణానికి చెంది మున్సిపల్ ఆర్పీ అనిత 10 మంది ఆధార్ కార్డులు సేకరించి వారికి సంబంధం లేకుం రాజేశ్వరి 1 అనే ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని మహిళ పొదుపు సంఘాన్ని ఏర్పాటు చే బ్యాంక్ మరియు బ్యాంక్ అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని సభ్యులుగా ఉన్న సంతకాలు ఫోర్జరీ చేసి 9 లక్షల రూపాయలు లోన్ తీసుకుని పంచుకున్నారు.ఇట్టి విషయ

జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 11(నిజం చెపుతాం): జగిత్యాల జిల్లా కోరుట్ల లో మహిళ సంఘాల పేరిట ఉత్తుత్తి (నకిలీ) సంఘాలు ఏర్పాటు చేసి. 10మంది ఆధార్ కార్డులు సేకరించి వారికి తెలియకుండా రాజేశ్వరి-1 మహిళ సంఘాన్ని ఏర్పాటు చేసి వారి సంతకాలు ఫోర్జరీ చేసి కోరుట్ల మున్సిపాలిటీ (మెప్మా)లో మైక్రో క్రెడిట్ ప్లాన్ అప్రూవల్ లేకుండా లక్షల రూపాయల లోన్ లు పొంది సామాన్య మహిళలకు అన్యాయం చేసిన ఒక ఆర్పీ అందుకు బాద్యులైన అందరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన చిట్యాల సుకన్య మాట్లాడుతూ మెప్మా కార్యాలయంలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాసుపోర్ట్ సైజ్ ఫోటోలు తనకు ఎలాంటి సమాచారం లేకుండా మెప్మ కార్యాలయం నుండి తీసుకువెళ్ళి తన సంతకం ఫోర్జరీ చేసి రుణాలు పొంది తన ను తన భర్తను బెదిరిస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో కేసు పెడితే భయభ్రాంతులకు గురిచేస్తున్న ఒక ఆర్పీ,న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు మేము వెళితే మమ్మల్ని వేదించుకుంటు మేమె వేధిస్తున్నామని బదనాం చేస్తుందని అందుకే కలెక్టర్ కు పిర్యాదు చేశామని బాధితురాలు చిట్యాల సుకన్య తెలిపారు. న్యాయం కోసం 10 నెలలు పడిగాపులు కాస్తున్నామని ఈ విషయాన్ని ప్రశ్నించి పాత్రికేయులు వార్తలు రాస్తే తన భర్తను భయభ్రాంతులకు గురిచేస్తూ,వేదిస్తున్నారని మాకు సంబంధించిన మా బంధువులు ఇంటికి గుంపులుగా వెళ్లి బెదిరిస్తున్నారు అని బాధితుల పక్షాన నిల్పడ్డ వారిని కూడా బెదిరిస్తున్నారని చిట్యాల సుకన్య జగిత్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఆ ఆర్పీ పై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని ఆమె వల్ల మాకు ప్రాణ భయం ఉందని అందుకే పిర్యాదు చేశామని తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీడీవో**




లోకేశ్వరం జూన్ 11 (నిజం చెపుతాం)సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోకేశ్వరం మండల ఎంపీడీవో సల్మాన్ రాజ్ తెలిపారు. మంగళవారం లోకేశ్వరంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, చికెన్ గున్యా,డెంగీ, కలరా వ్యాధులు సోకకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి, ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృషితో సింగరేణి స్టేడియం లో ఓపెన్ జిమ్



రామగుండం జూన్ 11, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,నిత్యం గ్రౌండ్ లో వాకింగ్ చేసే వందలాది మంది వాకర్స్, క్రీడాకారులు కోరిక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు చెప్పిన మాటల వరకే పరిమితం అయ్యింది.కానీ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల సందర్భంలో గ్రౌండ్ కి వచ్చినప్పుడు వాకర్స్ అందరూ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అని కోరడం జరిగింది. ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే సింగరేణి యాజమన్యం తో మాట్లాడి వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.వారి కృషి ఫలితం నేడు ఈ ఓపెన్ జిమ్ సింగరేణి ఉద్యోగులు, క్రీడాకారులు మరియు వాకర్స్ పక్షనా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదములు. సాయికుమార్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

## ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టాలని వినతి



రామగుండం జూన్ 11, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధిపెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక నగరంలోని, ఎన్ టి పి సి లో ,ఈ ఎస్ ఐ, దావఖాన ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ హ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాదులోని ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ జి. గాగ్డే కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రామగుండంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులు వేగవంతం చేయాలని వారు కోరారు. స్థానికంగా ఉన్న అసంఘటిత కార్మికులు, కార్మిక కుటుంబాలకు వైద్యానికి అనుకూలంగా ఉంటుందని వారు అన్నారు. వీలైనంత తొందరలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని వారు కోరారు.

## పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ కు ఘన సన్మానం



రామగుండం జూన్ 11, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి ఆర్.జీ వన్ ఏరియాలో ఇంజనీర్ గా.. విధులు నిర్వహించిన ఎస్ వి రామమూర్తి పదోన్నతి పొంది ,జిఎం (ఈ అండ్ ఎం) టెక్నికల్ సర్వీసెస్, కార్పొరేట్ కొత్తగూడెం నందు పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా, వారిని ఆర్. జీ. 1 ఇంచార్జి జిఎం బానోతు సైదులు మరియు అధికారులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఆర్. జీ.వన్ ఏరియాలో వారు చేసిన సేవలను కొనియాడారు. వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని అన్ని డిపార్ట్మెంట్ అధికారులు వారిని శాలువాలతో... ఘనంగా సన్మానించి, పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ .ఓ. టు ,జి .ఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ. ఏ .జీ ఎం. సివిల్ నాగేశ్వరరావు, ఏ .జీ. ఎం, ఆంజనేయులు, పిఓ, చంద్రశేఖర్, ఏజెంట్ ,చిలక శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి బైద్య, ఏజీఎం ఎక్స్ ఫ్లోరేషన్, శివ నారాయణ, ఎస్. ఈ సివిల్ కే డి ఆర్ ప్రసాద్, జితేందర్ సింగ్, ఎస్ .వి రావు, అభిలాష్ శ్రీనివాస్ ,వీరారెడ్డి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగులు, పెసర్లు అదనపు కోట అందించాలి

**- నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలి**



చెన్నరావుపేట రిపోర్టర్ జూన్ 11(నిజం న్యూస్ )ఈరోజు స్థానిక చెన్నారావుపేట మండల అగ్రికల్చర్ అధికారికి ఎం సిపిఐ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ రైతులకు జీలుగులు పెసర్లు అదనపు కోట అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు , రైతులకు సబ్సిడీ కింద వచ్చే వ్యవసాయ పనిముట్లు పరదాలు, పంపులు, నాగాండ్లు అందించాలని అన్నారు నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై దర్యాప్తు చేయాలని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మే షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు రైతులకు పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని భూసార పరీక్షలు నిర్వహించుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను సాంబయ్య అచ్చా నాయక్ గోరేమియా తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ అధికారుల అవినీతి అక్రమాలపై గిరిజన ఐక్య సంఘాలతో ఆందోళన ధర్నా

- **లంచాలకు ఆశపడి కోర్టు కేసులలో ఉన్న భూములకు పర్మిషన్లు ఇస్తున్న మున్సిపాలిటీ అధికారులు**
- **భూ కబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు**
- **వివాదాస్పద భూములకు ఇచ్చిన పర్మిషన్ లను వెంటనే రద్దు చేయాలి**
- **గిరిజన భూములకు రక్షణ కల్పించాలి**
- **జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి**
- **భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి**
- **లేనియెడల అన్ని కుల సంఘాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం**
- **గిరిజన ఐక్య సంఘాల డిమాండ్**

మహబూబాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూనమాలవేసి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ అధికారుల అవినీతి అక్రమాలపై భూక్య శ్రీను కుటుంబ సభ్యులతో పాటు గిరిజన ఐక్య సంఘాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు భూ బాధితులు మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం శనగపురం గ్రామ వీరారం తండా కు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఆస్తులు రెవెన్యూ సర్వే నెంబర్లు 275 278 279 లలో వారికి ఉండబడిన మొత్తం ఆస్తి భూమి దాదాపు 90 ఎకరాలు 1973- 74 వ సంవత్సరంలో 38/%జు% టెన్నెన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన భూములలో సుమారు 50 ఎకరాల భూమిని భూక్య శ్రీను తాతలు మరియు వారి కుటుంబ సభ్యులు అమ్ముకోగా మిగిలిన 40 ఎకరాల భూములను కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకుని రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్, మున్సిపాలిటీ అధికారులను ప్రలోభాలకు గురి చేస్తూ వారిని తప్పుదోవ పట్టిస్తూ మిగిలిన భూములను కబ్జా చేసుకున్నారు ఈ భూముల విషయంలో 2012 వ సంవత్సరం నుండి కోర్టుల చుట్టూ తిరుగుతూ హైకోర్టు మరియు లోయర్ కోర్టు లతోపాటు రాష్ట్ర మరియు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చుట్టూ తిరుగుతూ ఉన్నా కూడా గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ కబ్జాదారులు రెచ్చిపోయి పైన తెలుపబడిన సర్వే నెంబర్లలో ఉన్న భూములు కోర్టు లలో కేసులు పెండింగ్లో ఉన్న కూడా మున్సిపాలిటీ అధికారులు లంచాలకు బానిసై తమ హోదాను మరిచిపోయి నియమా నిబంధనలకు విరుద్ధంగా గృహ నిర్మాణ అనుమతులు జారీ చేశారు .ఇదే సర్వే నెంబర్లు గల భూములలో బాధితుడు భూక్య శ్రీను గృహ నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే వాటిని మున్సిపాలిటీ అధికారులు ఈ భూములు కోర్టులలో కేసులు పెండింగ్లో ఉన్నాయని చెప్పుతూ పరిమిషన్లను రద్దు చేయడం జరిగింది మరి భూ కబ్జాదారులకు ఒక న్యాయం గిరిజన రైతులకు ఒక న్యాయమా అని గిరిజన ఐక్య సంఘాల నాయకులు ప్రశ్నించారు. మున్సిపాలిటీ అధికారులకు డబ్బులు ముడుపుల రూపంలో అందుతనే పనులు జరుగుతున్నాయి కానీ ముడుపులు అందకపోతే పనులు వివిధ కారణాలు చెప్పి రద్దు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో బాధితుడు భూక్య శ్రీను కలెక్టర్ కార్యాలయం చుట్టూ, మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేకపోయింది. ఇకనైనా స్థానిక కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై స్పందించి పైన తెలుపబడిన సర్వే నెంబర్లలో సమగ్ర విచారణ జరిపించి బాధితులు భూక్య శీను కుటుంబ సభ్యులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు కోర్టు కేసులలో పెండింగ్లో ఉన్న భూమి సర్వే నెంబర్లలో ఇచ్చిన గృహ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో అన్ని కుల సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల






పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ హనుమాన్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ గోరు సేన జిల్లా కార్యదర్శి బోడ హరిలాల్ భూక్య శ్రీను భీమ లాల్ సింగ్ భావ సింగ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు విస్తృత అవగాహన

ఏటూరునాగారం(ములుగు)జూన్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతూప్రతి జిల్లాలో ఎంపిక చేసిన రెండు రైతు వేదికలలో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు.సేంద్రియ వ్యవసాయం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతు నేస్తం కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ అన్నారు.వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తో కలిసి వ్యవసాయ రంగం లో రైతు నేస్తం కార్యక్రమం పై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కొరకు, రైతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రెండు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ హాళ్లను ప్రారంభించామని ప్రతి మంగళవారం రైతు వేదికలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో పంటల మార్పిడి, పంటలకు వచ్చే చీడలు, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వెరైటీ పంటల సాగు చేసే రైతులతో, స్థానిక ఆదర్శ రైతులతో వారి



అనుభవాలను ఇతర రైతులకు తెలియజేసే కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వినియోగం వైపు దృష్టి పెట్టాలన్నారు. అధిక దిగుబడినిచ్చే పంటలకు రైతులు ప్రాధాన్యత ఇచ్చి వాటి సేద్య వివరాలను పద్ధతులను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకోవాలని రైతులకు సూచించారు.వ్యవసాయ సాగు మొదటి దశలో విత్తనాల ఎంపికలు రైతులు తొందర పడకూడదని విత్తనాల విషయంలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో రైతులు పండించే పంటలు ప్రపంచ దేశాలను ఆకర్షించే విధంగా ఉండాలని సేంద్రియ వ్యవసాయంపై రైతులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కాలానుగుణంగా పంట మార్పిడి చేయాలని



అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, వ్యవసాయ అధికారులు రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏవో సంతోష్ , వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా "బెస్ట్ అవైలబుల్ స్కీం" పాఠశాల సీట్ల కేటాయింపు

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.**





ఏటూరునాగారం(ములుగు)జూన్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నిష్పక్షపాతంగా బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలల సీట్లు కేటాయించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో సీట్ల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలో షెడ్యూల్ కులాల బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలలలో ప్రవేశాల కోసం దరఖాస్తుచేసుకున్నావిద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలోనే లక్కీ డ్రా ద్వారా 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి లో 20 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వీరిలో 11 మంది బాలికలు , 09 మంది బాలురు ఉన్నారని , ఐదవ తరగతిలో 22 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వారిలో 11 మంది బాలికలు , 11 మంది బాలురు ఉన్నారని మొత్తం జిల్లా వ్యాప్తంగా 42 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించమని తెలిపారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి తుల రవి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల విభాగంలో జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో భాగంగా ములుగు మండలంలోని అరవింద పాఠశాల, సాధన పాఠశాల , మంగపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి, ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా 110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 42 మంది విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ , జాకారం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జె.యాదగిరి , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.**



ఏటూరునాగారం(ములుగు)జూన్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ విద్య శాఖ అధికారి పణిని , డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పి .శ్రీజ మాట్లాడుతూ విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,శక్తి వంచన లేకుండా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాలలో బడి మానేసే విద్యార్థి సంఖ్య తగ్గించాలని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని తెలిపారు.ఈ సమావేశం లో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య, రమాదేవి, మల్లారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, దివాకర్, సురేందర్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మీర్ పెట్ (బాలపూర్) పరిధిలో గంజాయి, డ్రగ్స్ అమ్ముతున్న వారి పై చర్యలు తీసుకోవాలి

**- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కే, కాశీ విశ్వనాథ్ కి...బాల పూర్ ఏరియా పీవైఎస్ కమిటీ వినతి**



మీర్ పెట్,జూన్11,(నిజం చెపుతాం)మీర్ పేట్,బాల పూర్ పరిధిలో పిల్లలను, యువకులను వ్యసనపరులుగా మారుస్తున్న మాదక ద్రవ్యాలను నియంత్రించాలని... ప్రగతిశీల యువజన సంఘం, బాలాపూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలోఈరోజు మీర్ పేట ఇన్స్ పెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'ఇటీవల కాలంలో యువకులకు మహమ్మారి వలే పట్టి వారిని పీల్చి పిప్పిచేసేదిగా మాదక ద్రవ్యాలు తయారయ్యాయని, ప్రత్యేకించి మీర్పేట పరిధిలోనూ గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగం పెరగడం బాధాకరమైన విషయమని, 15 ఏళ్ళ లోపు పిల్లలను మొదలుకొని యువకులను, ప్రజలను మాదక ద్రవ్యాలకు వ్యసనంగా మారి క్రమంగా వ్యసనపరులుగా మార్చివేస్తున్నదని, ఇది వారి ఆరోగ్యాన్ని తద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను గుల్లగుల్లగా మార్చివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మీర్పేట పరిధిలోని బాలాపూర్ చౌరస్తా దగ్గర రక్త మైసమ్మ గుడి ఎదురుగా, లెనిన్ నగర్లోని నిర్మాణంలో వున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళ దగ్గర, మీర్పేట చెరువు, అల్మాస్ గూడలోని రాజీవ్ గృహకల్ప, గాంధీనగర్ బస్తీ తదితర ప్రాంతాలలో ప్రధానంగా మాదక ద్రవ్యాలు అమ్మకం, సేవనం కొనసాగుతున్నట్లు వారి దృష్టికి తీసుకెళ్ళారు. వీటిపట్ల ప్రత్యేక దృష్టి పెట్టగలరని మాదక ద్రవ్యాల అమ్మకం, అమ్మకం దారుల పట్ల కఠిన వైఖరి చేపట్టి ప్రజలను ముఖ్యంగా పిల్లలను, యువకులను వీటి బారి నుండి రక్షించాలని ప్రగతిశీల యువజన సంఘం గా విజ్ఞప్తి చేశారు.దీనిపై ఇన్స్ పెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ.. అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, యువకుల్లో, ప్రజలలో వీటిపట్ల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీవైఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యం.రవి కుమార్, బీఎస్ కృష్ణ, బాలాపూర్ ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కే.రాకేష్, కే.భీమేష్, ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి కే.శంకర్, నాయకులు జీ.మహేశ్, యన్.కాశీనాథ్, శేఖర్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ఆలస్యం చేయవద్దు

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, జూన్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి:అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పెండింగులో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆమె ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులు, మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల తీరును అదే విధంగా ఎన్నికల కంటే ముందు శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల తీరు పై ఆమె ఆరా తీశారు.ఎక్కడైతే అభివృద్ధి పనులు నిలిచిపోయాయో తక్షణమే అట్టి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇంటర్నల్ రోడ్డు లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పలు అంశాలపై ఆమె చర్చించారు. అదేవిధంగా వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రజలకు అధికారులు కూడా అందుబాటులో ఉండాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్ రామ్, డి ఈ యాదయ్య, ఏఈ భార్గవ్ రెడ్డి, కౌన్సిలర్లు బాదావత్ రవి నాయక్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డి గళ్ళ సుమన్, తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ అందజేయాలి

**- అడిషనల్ డి ఆర్ డి ఓ సూర్యారావు..**



మాడ్గుల జూన్ 11 (నిజం చెపుతాం) :మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ లు కుట్టి అందజేయాలని మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో కుట్టు కేంద్రాలను అడిషనల్ డి ఆర్ డి ఓ సూర్యారావు సందర్శించి వారికి సూచించారు.అదేవిధంగా కుట్టు కేంద్రాల వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బట్టలను నాణ్యతగా కుట్టి ఈనెల12వ తారీకు వరకు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నరసింహ,సిసి పోచయ్య,విఓఏలు,మాస్టర్ ట్రైనర్ జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**



చేవెళ్ల, జూన్11 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల కేంద్రంలోని భూపోరాట కేంద్రం సీపీఐ కాలనీ ఫేస్ టులో మండల సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి ఎండీ మక్బూల్ అధ్యక్షతన చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలలో రైతుభరోసా పథకం ద్వారా ఇస్తామని ప్రకటించిన ఎకరానికి పదిహేను వేల రూపాయల నిధులను తక్షణమే విడుదల చేయాలని ఒకపక్క వర్షాలు ప్రారంభమయ్యాయి. రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలు నాటుకునేందుకు ఎరువులు కొనుక్కోవడానికి రైతుభరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులు నకిలీ లేకుండా నాణ్యతగా ఉండే విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గతంలో పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కూడా విడుదల చేయాలని కోరారు. ఎన్నికల హామీలలో ఇచ్చినటువంటి అన్ని హామీలను త్వరితగతిన అమలు చేయలన్నారు. మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో గత 16 నెలలుగా గుడిసెలు వేసుకుని భూ పోరాటం చేస్తున్న ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి, జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేఎంయు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, విజయమ్మ, లత, అనసూయ, జయమ్మ, మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు శివ, యాదగిరి, శ్రీకాంత్, పెంటయ్య, ఎలీషా, ఒగ్గు సత్యనారాయణ, ప్రజానాట్య మండలి కళాకారుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.**



ఏటూరునాగారం(జంగాలపల్లి)జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఉపాధ్యాయులను ఆదేశించారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ జంగాలపల్లి గ్రామం లో జరిగిన గ్రామ సభ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలనిగ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ప్రత్యేకంగా విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల సంఖ్య గ్రామాలలో ఉండే విద్యార్థుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పణిని, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజేఎఫ్ పాదయాత్రను విజయంతం చేయండి

**- జర్నలిస్టుల హక్కుల సాధనకు డీజేఎఫ్ కార్యాచరణ14న మంచిర్యాలలో డీజేఎఫ్ పాదయాత్ర.**

ఏటూరునాగారం జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంచిర్యాల: వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలివ్వడంతోపాటు జర్నలిస్టులపై అక్రమకేసులను బనాయించడాన్ని నిరసిస్తూ జూన్ 14 శుక్రవారం నాడు ఉదయం డీజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాదయాత్ర చేపట్టనున్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్‌కి జర్నలిస్టుల హక్కుల సాధనకై గల సమస్యలతో పొందుపరిచిన వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు డీజేఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ మంగళవారం తెలిపింది. ఈ పాదయాత్ర కార్యక్రమానికి డీజేఎఫ్ జాతీయ నాయకులు,రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని వారు తెలిపారు.కావున డిజెఎఫ్ జిల్లా నాయకులు,మండల నాయకులు మరియు మంచిర్యాల జిల్లా సభ్యులతోపాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులంతా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కమిటీ కోరింది.

## సెక్రటేరియేట్ హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే పర్యటన



రామగుండం జూన్ 11, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం ఎమ్మెల్యే హైదరాబాద్ లో పర్యటించారు.నేటికనుగుణంగా గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని ఆధునికరించి, ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్.ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చొరవతో త్వరలోనే 35 కోట్ల రూపాయలతో రామగుండం పారిశ్రామిక కేంద్రంలో బీసీ సంక్షేమ భవనం ఏర్పాటు, బీసీ సంక్షేమ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం, పారిశ్రామిక ప్రాంత అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపేందుకై అహర్నిశలు పాటుపడుతున్న, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. తేదీ:- 11-6-2024 మంగళవారం రోజున సెక్రటేరియట్ హైదరాబాదులో కరీంనగర్ రీజియన్ పరిధిలోని ఆదాయంలో ప్రతి ఏటా లాభాలు అందించే, గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ గతంలో నిర్మించినది కావడంతో బస్టాండు కూడా శిథిలావస్థకు చేరువ కావస్తున్న సందర్భంలో నేటి జనాభాకు అనుగుణంగా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేందుకై గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మోడల్ బస్టాండు వలె అధునీకరించాలని, ప్రస్తుతం పెరిగిన ప్రయాణికుల రద్దీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా ఉంటుందని, అలాగే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ నుండి గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని సర్వీసులను నడిపించాలని, అలాగే మెట్రో నగరాలకు తదితర పట్టణాలకు ప్రధాన రూట్లలో మరిన్ని సర్వీసులను నడిపించినట్లయితే ప్రయాణికులకు సౌకర్యం వంతంగా ఉండటంతో పాటు, ఆర్టీసీకి ఆదాయం వస్తుందని ఖాళీగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో ఆర్టీసీ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు.. చేసినట్లయితే నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ లో, ప్రయాణికుల వలన కొంత ఆదాయం సమకూరుతుందని అలాగే రామగుండం నియోజకవర్గంలో, బీసీ సంక్షేమ భవనాన్ని ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ని కోరిన నేపథ్యంలో.. మంత్రి సానుకూలంగా స్పందించి ,త్వరలోనే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ని మోడల్ బస్టాండు గా అధునీకరిస్తామని, అలాగే ప్రధాన నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు కూడా సర్వీసులను పెంచుతామని, అదే విధంగా ఆర్టీసీకి ఆదాయం వచ్చే విధంగా ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా 35 కోట్ల రూపాయలతో త్వరలోనే బీసీ సంక్షేమ భవనాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా.. మాట్లాడడం జరిగినది.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం,కరెంట్ షాక్ తో దుక్కిటి ఎద్దు మృతి



మల్హార్ రావు(భూపాలపల్లి) జూన్ 11(నిజం చెపుతాం) మండలం లోని పెద్దతుండ్ల గ్రామ పంచాయతీ పరది లోని కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన బియ్యని రాములు ఎద్దు, ఈ రోజు ఉదయం కరెంట్ ట్రాన్సఫర్ గద్దెకు తగలడంతో కరెంట్ షాక్ కొట్టి అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. ఎద్దు విలువ ఎనభై వేలు ఉంటుంది అని రైతు అన్నాడు. కరెంట్ ట్రాన్స్ఫర్ చుట్టూ కంచె లేకపోవడం తో మూగ జీవాలు కరెంట్ కు బలి అవుతున్నాయి, అని స్థానికులు ఆరోపించారు. విద్యుత్ అధికారులు ట్రాన్సఫర్ చుట్టూ కంచె నిర్మించాలి అని రైతులు డిమాండ్ చేశారు. రైతును ప్రభుత్వ పరంగా ఆదుకొని ఎద్దుకు నష్ట పరిహారం ఇవ్వాలి అని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన ఎంఐఎం నాయకులు



గండిపేట్, జూన్ 11 (నిజం చెపుతాం): హిమాయత్ సాగర్ షావుడమ్మ అమ్మవారి దేవాలయంలో మంగళవారం ఘనంగా అమ్మవారికి ఎంఐఎం నాయకుల ఆధ్వర్యంలో బోనం సమర్పించారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ భారీ మెజార్టీతో గెలిస్తే, హిమాయత్ సాగర్ లోని శవుడమ్మా అమ్మవారి ఆలయంలో బోనం సమర్పిస్తామని ఆనాడు మొక్కుకున్నామని, అమ్మవారి దయతో భారీ మెజార్టీతో అసదుద్దీన్ ఓవైసీ గెలుపొందారని దీంతో అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నామని ఎంఐఎం నాయకులు శ్రీనివాస్, గంగారాం, వెంకటేష్, శారద, సునంద లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో హైదరాబాద్ పార్లమెంటు సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ భారీ మెజార్టీతో గెలుపొందారని పేర్కొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించిన వారిలో తదితరులు ఉన్నారు.

## ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



చేవెళ్ల, జూన్11 (నిజం న్యూస్) : ఆశా కార్యకర్తలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో డిప్యూటీ డీఎంహెచ్వో దామోదర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ చేవెళ్ల మండల అధ్యక్ష ,కార్యదర్శులు అన్నపూర్ణ, విజయలక్ష్మి, కోశాధికారి ఉమా, మంజుల, శాంత, సుజాత, పావని, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు విమానాశ్రయంలో స్వాగతం పలికిన దేవర వంశీ



గండిపేట్, జూన్ 11 (నిజం చెపుతాం): మెదక్ ఎంపీ గా గెలిచి, తొలిసారిగా హైదరాబాద్ కు విచ్చేసిన రఘునందన్ రావు కు హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో బీజేవైఎం నగర కార్యదర్శి దేవర వంశీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి హైట్రిక్ సాధించారని తెలిపారు. మోడీ హయంలోనే భారత దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మెదక్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రఘునందన్ రావు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అర్పన్ కుమార్, ప్రభు పూజారి, రఘు గౌడ్, సాయి తేజ కూడా ఉన్నారు.

## మంత్రి సీతక్కను కలసిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం జూన్ 11, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి 11- 6- 2024, ఈరోజు హైదరాబాద్ సెక్రటేరియట్ లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.దిటి బాలరాజు మరియు ఐ ఎన్ టి యు సి నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్ అరగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా చెరుకుపల్లి వంశీధర్ రెడ్డి నియమకం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 11(నిజం న్యూస్ ) మహేష్ కుమార్ గౌడు పిసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, మరియు ఎమ్మెల్సీ ను ఈరోజు నర్సంపేట నియోజకవర్గ వాసి,డాక్టర్ చెరుకుపల్లి వంశీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ వైస్ చైర్మన్ నియామకం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ వైస్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు నా వంతుగా బాధ్యత సక్రమంగా నిర్వహిస్తారని, నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని వంశీధర్ రెడ్డి తెలియజేశారు, మహేష్ గౌడ్, వంశీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డీఎస్సీ ద్వారా త్వరలోనే టీచర్ పోస్టులు భర్తీచేస్తాం

**- వందేమాతరం ఫౌండేషన్ ను అభినందిస్తున్నా: సీఎం రేవంత్.**



కల్వకుర్తి జూన్ 11 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పోత్సహించడం అభినందనీయం. ఇప్పుడు సర్వీసులో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ లలో 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. చాలా రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, కేంద్రమంత్రులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం రూ. 80 వేలు ఖర్చు పెడుతోంది. విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యాలు పాఠశాలల లోని ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రతి వర్గాల విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ భవనాల వసతి ఉంది. ప్రభుత్వ పాఠశాల అనుకున్న విధంగానే బాగా చదువుతూ మంచి ఫలితాలతో రాణిస్తున్నారు అదేవిధంగా క్రీడలు ఆట పోటీలలో కూడా రాష్ట్ర స్థాయి దేశస్థాయిలో మంచి పేరు తెచ్చి పెడుతున్నారు. అదేవిధంగా వారికి విద్యా బోధన కలిగించే విధంగా టీచర్ల అవసరం కూడా ఉన్నది. దానికి త్వరలోనే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు రాష్ట్రంలో భర్తీ చేస్తాం.

# ప్రామిసరీబినోట్ అంటే..!

**- ప్రోనోటు రాసుకున్నప్పుడు పాటించవలసిన నియమ నిబంధనలు.**

**- ప్రామిసరీ నోట్ రాసేటప్పుడు క్రింది 12 విషయాలు తప్పక గుర్తుపెట్టుకోవాలి.**

**- ప్రజలకు దీని పై అవగాహన కల్పించడమే లక్ష్యం స్టోరీ రైటర్ నిజం న్యూస్ జర్నలిస్ట్ సిద్ధిక్ .**

కల్వకుర్తి జూన్ 11 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ప్రామిసరీ నోట్ (ప్రోనోట్) అంటే రాతపూర్వకమైన పత్రమని అర్థం. ప్రామిసరీ నోట్‌లో డబ్బు ఇచ్చే వ్యక్తి (రుణదాత), అప్పు తీసుకున్న వ్యక్తి (రుణగ్రహీత) పూర్తి పేర్లు, చిరునామాలు ఉండాలి. మనిషికి అనేక అవసరాలు తీర్చే సాధనం డబ్బు అందుకే ఆర్థిక అవసరాలు ఉన్న వ్యక్తులు ఇతరుల నుంచి అప్పులు తీసుకోవడం సాధారణమైపోయింది. నమ్మకంతో ఎటువంటి ష్యూరిటి లేకుండానే అప్పులు ఇచ్చేవారు కొందరైతే ప్రామిసరీ నోటు రాసుకుని రుణమిచ్చేవారు ఇంకొందరు. ఇలా రాసుకునే ప్రామిసరీ నోట్లు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి%%? వాటి కాలపరిమితి ఎంత..? ప్రామిసరి నోటు ఎటువంటి లక్షణాలు కలిగి ఉండాలి..? డబ్బులు నష్టపోకుండా ఉండాలంటే ప్రామిసరీ నోటు ఏ విధంగా ఉండాలి వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. లిప్రజలు తమ అవసరాల కోసం అప్పు తీసుకోవడం సహజం. ఈక్రమంలో సెక్యూరిటీ ప్రామిసరి నోట్ న్యాయపరంగా చెల్లే విధంగా రాసుకోవడం లేదు. దీంతో అప్పు ఇచ్చిన వారు కోర్టులో దావా వేసినా.. న్యాయపరంగా చెల్లుబాటు కాకపోవడంతో దావాలు వేసినా ఫలితం ఉండ దంలేదు. అప్పు తీసుకున్న వారు కొంతమంది అప్పునుంచి ఎలా తప్పించుకోవాలని అనేక ఆలోచనలు చేస్తుండడంతో కోర్టులలో ప్రామీసరి నోట్ కేసులు పెరిగిపోతున్నాయి. అప్పు పెద్ద మొత్తమైనా లేక చిన్న మొత్తమైనా, అప్పు తీసుకున్నవారు పరిచయస్తులైనా లేక దగ్గరి వారైనా, బంధువులైనా, ఎవరైనా సరే, డబ్బు అప్పుగా తీసుకున్న వారి దగ్గరనుంచి ఋణపత్రాన్ని రాయించుకోవడం చాలా ముఖ్యం. డబ్బు విషయంలో ఎవరిని నమ్మే పరిస్థితి లేదు. డబ్బు గడ్డి తినిపిస్తుందనే సామెత తెలుగులో ఉండనే ఉంది. డబ్బు కోసం సొంత వారిని కూడా మోసం చేసిన ఘటనలు మన చుట్టూ రోజు జరుగుతూనే ఉన్నాయి. డబ్బు విషయంలో చిన్న అజాగ్రత్త వహించినా కూడా మోసపోవాల్సి వస్తుంది. నేడు మన అనుకున్న వ్యక్తికి డబ్బు ఇస్తాం. ఆ డబ్బు ఇచ్చే సమయానికి ఆ వ్యక్తితో విభేదాలు తలెత్తితే ఆ డబ్బును రాబట్టుకోవడంకు చుక్కలు లెక్కపెట్టాల్సిందే. అందుకే మన అనుకున్నా కూడా డబ్బు ఇచ్చే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డబ్బులు ఎవరికి ఇచ్చినా, ఎంత మొత్తంలో వడ్డీ కి ఇచ్చినా కూడా సరైన పద్దతిలో ప్రామిసరీ నోటును రాయించుకోవాల్సి ఉంటుంది. అలా ప్రామిసరి నోటు రాయించుకుంటేనే ఆ డబ్బుపై ఆశ పెట్టుకోగలం. ఒకవేళ ఆ వ్యక్తి ఇవ్వనంటూ మొండికి వేస్తే కోర్టులో ఆ ప్రామిసరి నోటుతో డబ్బును రాబట్టుకునే అవకాశం ఉంటుంది. అందుకే ప్రామిసరి నోటు రాసుకునే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కోర్టులలో చెల్లే విధంగా ప్రామిసరి నోటు ఉండాలని, లేదంటే ఆ డబ్బులకు భద్రత లేనట్లే అంటూ న్యాయవాదులు చెబుతున్నారు. ప్రామిసరి నోట్లు రాయించుకునే సమయంలో తప్పకుండా పాటించాల్సిన కొన్ని విషయాలను మనం ఇప్పుడు చర్చిద్దాం. ప్రామిసరి నోట్ల విషయంలో కొందరు తరచు చేసే తప్పులు ఏంటంటే ఆ నోట్లపై స్టాంపులు అతికించక పోవడం, జామీను సంతకం తీసుకోక పోవడం, సాక్షి సంతకం చేయించుకోక పోవడం. ఇక ప్రామిసరి నోటు సొంత దస్తూరితో రాయడం. ఈ నాలుగు తప్పులు చేయడం చేయకుండా ఉండాలి. ఎంత మొత్తంకు ప్రామిసరి నోటు రాయించుకున్నా కూడా తప్పనిసరిగా స్టాంపులు అతికించాలి. స్టాంపుపై డబ్బు తీసుకున్న వ్యక్తి సంతకం చేయించుకోవాలి. ఇక ప్రామిసరి నోటులో జామీను అనే ఆప్షన్ ఉంటుంది. కాని అంతా కూడా దాన్ని పట్టించుకోరు. కాని అదే చాలా కీలకం. తప్పనిసరిగా అప్పు తీసుకున్న వ్యక్తి మరో వ్యక్తిని తన జామీనుగా ఉంచాలి. ఇక సదరు వ్యక్తికి డబ్బు ఇచ్చినట్లుగా డబ్బు ఇచ్చే వ్యక్తి ఒక సాక్షిని కూడా సంతకం చేయించాలి. ఇక మరో ముఖ్యమైన విషయం ఏంటీ అంటే డబ్బు తీసుకున్న వ్యక్తి ప్రామిసరి నోటును రాయాల్సి ఉంటుంది. ఒకవేళ అతను రాయకుంటే ఎవరైతే రాస్తారో వారి సంతకం ఉండాలి. అంతే కాని డబ్బు ఇచ్చే వ్యక్తి అస్సలు రాయవద్దు. ఇక లక్షకు ఒక ప్రామిసరి నోటు చొప్పున రాయించుకుంటే బెటర్. మూడు నాలుగు లక్షలకు కలిపి ఒకే ప్రామిసరి నోటును రాయించుకుంటే న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది. వడ్డీ ప్రభుత్వ కండీషన్స్‌కు తగ్గట్లుగా ఉండాలి. అనగా 2 రూపాయలు అలా కాదని అయిదు, పది రూపాయల వడ్డీని ప్రామిసరి నోటులో రాస్తే ఆ నోటు కోర్టులో చెల్లదు. ప్రామిసరి రాస్తున్నప్పుడు పాటించాల్సిన నియమాలు ప్రామిసరి నోట్ రాతపూర్వకంగా ఉండాలి. 1. రాతపూర్వకంగా ఉండాలి. 2. షరతులు లేకుండా ఉండాలి. 3. అప్పు తీసుకునే వారి పేరు స్పష్టంగా ఉండాలి. అంటే ప్రభుత్వ వ్యవహారాల్లో భాగంగా ఎలా ఉందో అలా ఉండేలా చూసుకోవాలి. 4. ఎవరి పేరు మీద రాయబడింది, ఎవరికి ఇవ్వాల్సింది రాయాలి. 5. ప్రామిసరీ నోటు రాసిన స్థల, తేదీలను పేర్కొనాలి. 6. అప్పు తీసుకున్న సొమ్ము అంకెల్లోనూ, అక్షరాల్లోనూ రాయాలి. 7. రెవెన్యూ స్టాంప్ అంటించి, సంతకం చేయాలి. 8. అడిగిన తక్షణం మీకు గానీ మీ అనుమతి పొందిన మరొకరికి గానీ సొమ్ము చెల్లించగల వాడను అనే భేషరతు నిర్వహణ ఉండేలా చూసుకోవాలి. 9. సాక్షుల వివరాలు ఉంటే మంచిది. 10. దీనికి అటెస్టేషన్ అవసరం లేదు. 11. నగదు ద్వారా ముట్టినదో, చెక్కుద్వారా ముట్టినదో రాయాల్సి ఉంటుంది. 12. ప్రామిసరీ నోటులో పోస్టాఫీసు జారీ చేసే రెవెన్యూ స్టాంప్‌లను అతికించాలి. తీసుకున్న అప్పును తీర్చవలసిన సమయంలో తీర్చకపోతే, సివిల్ కోర్టులో డబ్బు వసూలు చేయడం కోసం కేసు వేయవచ్చును.




### ప్రామిసరీ నోట్ కాలపరిమితి....

ప్రామిసరీ నోట్ పై ఉన్న తేదీ నుంచి మూడేళ్లు, ప్రామిసరీ నోట్ రాసిన తేదీ నుంచి మూడేళ్లలోపు రుణగ్రహీత సొమ్ము చెల్లించకుంటే కోర్టులో కేసు దాఖలు చేయవచ్చు. ఆపైకాలం దాటితే కోర్టులో కేసు వేయడానికి వీలు లేదు. మూడేళ్ల కాలంలో రుణగ్రహీత ఏమైనా సొమ్ము చెల్లిస్తే ప్రామిసరీ నోట్ వెనుక ఎంత చెల్లించిందీ రాసి, సంతకం చేసి తేదీ వేయాలి. దీంతో ఆ తేదీ నుంచి తిరిగి మూడేళ్లు ప్రోనోట్‌కు కాలపరిమితి ఉంటుంది. నోటీసు :- కోర్టులో కేసు ఫైల్ చేసే ముందు తప్పకుండా మూడు సంవత్సరాలలోపు మాత్రమే నోటీసు ఇచ్చి కోర్టులో దావా వేయాలి. వడ్డీ : అప్పుగా తీసుకున్న సొమ్ముకు రూ. 2 మాత్రమే వడ్డీగా వసూలు చేయాలి. అధిక వడ్డీ వసూలు చేయడం నేరం.

### ఎంతమొత్తానికి ప్రామిసరినోటు వ్రాసుకొనవచ్చు....

అయిదు లక్షల వరకు మాత్రమే ప్రామిసరి నోట్లను వాడితే బెటర్. అంతకు మించి డబ్బు ఇస్తే 100 రూపాయల బాండ్ పేపర్‌ను వాడటం ఉత్తమం. ఇక ప్రామిసరి నోటును డబ్బు తీసుకునే వ్యక్తి కుటుంబ సభ్యుల సమక్షంలో రాయించుకుంటే మంచిది. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రామిసరి నోటు కోర్టుకు వెళ్తే కోర్టు పరిగణలోకి తీసుకుంటుంది. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లుగా రాయించుకుంటే ఆ డబ్బు రావడం అనుమానమే.

### రుణగ్రహీత బాధ్యతలు....

ఖాళీ ప్రామిసరీ నోట్లు, చెక్కులపై సంతకాలు చేస్తే ఇబ్బందులు తప్పవు. తాను అప్పుగా తీసుకున్న సొమ్మును సకాలంలో తీర్చాలి. తన ఆర్థిక శక్తి ఎంత ఉందో అంతవరకే అప్పు తీసుకోవడం మంచిది. ప్రోనోట్ బదిలీ ట్రాన్స్ఫర్ అఫ్ ప్రామిసరీ నోట్ ప్రామిసరీ నోట్‌ను రుణదాత తనకు కావాల్సిన వ్యక్తికి బదిలీ చేయవచ్చు. రుణగ్రహీత నుంచి అప్పు వసూలు చేసుకునే హక్కును బదిలీ చేయవచ్చు. మనిషి మాట తర్వాత అంతగా విలువ ఇచ్చేది ప్రామిసరీ నోటు కే. ఒకసారి మనిషి ఇచ్చే మాట కంటే కూడా ఎక్కువ విలువ దానికే ఉంటుంది. అందుకే పెద్ద పెద్ద ఒప్పందాలు ఏమైనా చేసుకునేది ఉంటే ప్రామిసరీ నోటు తప్పనిసరిగా వాడతారు. ఆ నోటు ఉంటే ఇంక తమకు చెందిన దాన్ని వేరే వాళ్ళు వచ్చినా తీసుకోలేరు అనుకుంటారు. కానీ ఆ ప్రామిసరీ నోట్ రాయడానికి కూడా ఒక పద్ధతి ఉంది. ఇప్పుడు చెప్పబోయే రూల్స్ పాటిస్తేనే ఆ ప్రామిసరీ నోట్ చెల్లుతుంది. అప్పు ఇచ్చే వాళ్ళు అప్పు తీసుకునే వాళ్ళు ఇద్దరికీ కచ్చితంగా 18 ఏళ్లు మెజారిటీ ఏజ్ నిండి ఉండాలి. లేకపోతే ఆ ప్రామిసరీ నోటు చెల్లదు. ప్రామిసరీ నోటు తయారు చేసేటప్పుడు ఇచ్చే వాళ్ళు తీసుకునే వాళ్ళు కచ్చితంగా అక్కడ ఉండాలి. ప్రామిసరీ నోట్ చెల్లే వ్యవధి మూడు సంవత్సరాలు. 3 సంవత్సరాల లిమిటేషన్ పీరియడ్ నోట్ మీద రెవెన్యూ స్టాంప్ అంటించి దానిపై అడ్డంగా సంతకం చేయాలి క్రాస్ సిగ్నేచర్ ఆన్ వన్ రూపీ రెవెన్యూ స్టాంప్ .ఆ రెవెన్యూ స్టాంప్ ధర మినిమం ఒక రూపాయి ఉండాలి. ప్రామిసరీ నోట్ పై కోటి రూపాయల వరకు అప్పుగా ఇవ్వచ్చు. అలా ఎక్కువ మొత్తంలో డబ్బు లావాదేవీలు ఉంటే న్యాయవాదిని కచ్చితంగా తీసుకెళ్లాలి. నేను ఫలానా వ్యక్తి దగ్గర అప్పు తీసుకున్నాను. తిరిగి ఆ వ్యక్తి కి గాని లేదా తను సూచించిన మరో వ్యక్తి కి గాని అప్పు గా తీసుకున్న డబ్బులను తిరిగి ఇచ్చేస్తాను. అనే పాయింట్ లేకపోతే ఆ ప్రామిసరీ నోట్ తయారు చేయించినా కూడా ఉపయోగం ఉండదు. అన్ సౌండ్ మైండ్ పర్సన్ మతిస్థిమితం లేని వ్యక్తులు ప్రామిసరీ నోటు రాస్తే ఆ నోట్లు చెల్లదు. ఒకవేళ అప్పు తీసుకున్న వ్యక్తి డబ్బును ఇవ్వకపోతే ఆ ప్రామిసరీ నోట్ తో డబ్బును తిరిగి వసూలు చేయవచ్చు. ఇవి ప్రామిసరీ నోట్ తయారు చేసేటప్పుడు దృష్టిలో పెట్టుకోవాల్సిన విషయాలు.

# పేటలో ఘనంగా పాలకమవ్వ జాతర



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం)నారాయణపేట ప్రతి సంవత్సరం జూన్ నెల అమావాస్య తరవాతి మంగళవారం నాడు ఘనంగా పోల్కమవ్వ జాతర నిర్వహిస్తారు ఈ జాతరలో అనేక మంది భక్తులు పాల్గొంటారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున అమ్మ వారికి బోనాలు సమర్పించి గొర్రెలలు, కోళ్లు కోయటంవల్ల అమ్మవారు ఊరిని సల్లంగ ఉంచుతుందని భక్తుల నమ్మకం. ఈ జాతరలో ఇతర రాష్ట్రాల నుండి కూడ అనేక మంది భక్తులు పాల్గొంటారు. అమ్మవారికి నల్గు వారాలు బోనాలు సమర్పిస్తుంటారు ఆలయ పూజారులు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్) రామాంతపూర్ డివిజన్,అర్.టి.సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ బాబు (కన్ని ) ఈ మద్య కాలం లో అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యరు , ఎమ్మెల్యే కి విషయం తెలిసినవెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతనిని పరామర్శించారు,ఆరోగ్యపరిస్థి తెలుసుకుని,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు తెలిపారు, ఈ కార్యక్రమము లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు,పసుల ప్రభాకర్ రెడ్డి , బోసాని పవన్,సురేష్ అన్న ,మల్లికార్జున్,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు,

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా, మీ ఇంటి బిడ్డగా, మీ పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ -11,( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని పలు కాలనీల వాసులు వారి వారి సమస్యలను విన్నవించుకుంటూ పరిష్కార దిశగా ఆలోచించాలని అలాగే మంగళవారం ఉదయం సాయిబాబా కాలనీ సాయిరాం కాలనీ వాసులు కలిసి డ్రైనేజీ రోడ్ల సమస్యల చర్చించగా ఆపదలో మీ ఇంటి పెద్దకొడుకుగా నావంతు తోడ్పాటు అందిస్తానని ఇచ్చిన మాట మేరకు తోడుంటున్నా. ఉప్పల్ నియోజకవర్గంలో బిడ్డా... గీ సహాయం చేయి అని వచ్చిన వారికి అండగా ఉండే ప్రయత్నం చేస్తున్నా. సీఎం రేవంతన్న తోడుగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని మాటిస్తున్నా ఉన్నారు,

# మీరు గాని మీ జీవితంలో మొట్ట మొదటి సారి కోర్టు కి వెళ్తున్నట్లు అయితే ఈ పాయింట్స్ గుర్తు పెట్టుకోండి

**- ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యం స్టోరీ నిజం న్యూస్ జర్నలిస్ట్ సిద్దిక్.**



కల్వకుర్తి జూన్ 11 ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):- టైమ్ కి కోర్టు లో ఉండండి. పిల్లలను కోర్టు కు తీసుకోని వెళ్లకండి. మోడరన్ డ్రెస్ లు వేసుకొని వెళ్లకండి. గుట్కాలు, సిగరెట్ లు వంటివి కోర్టు కి తీసుకొని వెళ్లకండి. ఫోన్ లను సైలెంట్ లో పెట్టుకోండి. కోర్ట్ లో అతిగా మాట్లాడకండి, జడ్జి మీకు మాట్లాడడానికి కొంత సమయం ఇస్తారు అప్పుడు మాత్రమే మాట్లాడండి. మీ నెక్స్ట్ వాయిదా ఏ తేదీ నా వేశారో తెలుసుకోండి. కోర్టు లో మీ లాయర్ కి కాల్ చేసి విసిగించకండి, ఒకవేళ మీ లాయర్ బిజీగా వుంటే, మెసేజ్ పెట్టండి. కోర్టు లో ఉన్నప్పుడు మీ యొక్క ఎమోషన్ లని కంట్రోల్ లో పెట్టుకోండి.

# ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడా

**- కార్పొరేటర్ బన్నాల**

**- ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,(నిజం న్యూస్)ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌందర్య లత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన %=o% 30 వేల రూపాయల నిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలకు వాడాలని అన్నారు, అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత వారి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యాన్లు, కుర్చీలు, బాత్రూం డోర్స్ సరిగ్గా లేవని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది, సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వెంటనే కుర్చీలు ఫ్యాన్లు బాత్రూం డోర్స్ కొనాల్సిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా ఏదైనా అత్యవసర పనులకు నిధులు అవసరమైతే తనను సంప్రదించాల్సిందిగా కోరడం జరిగింది. సమావేశంలో డాక్టర్ సౌందర్య లత, పి హెచ్ ఎన్ కరుణా దేవి, సూపర్వైజర్ భోగా ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

# మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీం అప్రమత్తంగా ఉండాలి

**- వాటర్ లాగింగ్ పాయింట్లపై స్పెషల్ ఫోకస్..**

**- మూడు ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు..**

**- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 11,( నిజం న్యూస్)వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ టీమ్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమీషనర్ త్రిశేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు 3 షిఫ్ట్ ల్లో పనిచేయుటకు 3మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట సూచిక బోర్డులు, ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు, కల్వర్టులు,డ్రైనేజి, కాలువలలో పూడికలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాల్లో బడిబాట కార్యక్రమం



మల్హర్ రావు (భూపాలపల్లి) జూన్ 11 (నిజం చెపుతాం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామంలో అంగన్ వాడి కేంద్రాల్లో మంగళవారం అంగన్ వాడి సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్నీ నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని చిన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించడం ద్వారా పాలు,గుడ్లు,పప్పులు,నూనెలు,బాలామృతం తదితర పోషకారాలు లభించే ఆహారపదార్థాలు ప్రభుత్వం ద్వారా అంధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ప్రమీల, రమా, అనూష, ఆయాలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# తలసాని శంకర్ పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 11,( నిజం న్యూస్) మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , నీలం రెడ్డి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది.

# ఎరువుల దుకాణాలకు తనిఖీ



సంగా రెడ్డి సిర్గాపూర్ జూన్ 11(నిజం చెపుతాం )ప్రస్తుతం వానాకాలం దృష్టిలో ఉంచుకొని సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారుఅలాగే స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ నిర్వహించాలని చెప్పటం జరిగింది అయన వెంట మండల వ్యవసాయ అధికారి శశాంక్ ఉన్నారు. దుకాణ దారులు ఉన్నారు

# వసతి గృహాల నిర్వహణపై వర్క్ షాప్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 11 (నిజం చెపుతాం) బీసీ వసతి గృహాలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బిసి కళాశాల వసతి గృహము నందు వసతి గృహ సంక్షేమ అధికారులకు, నాలుగవ తరగతి సిబ్బందికి వసతి గృహ నిర్వహణ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన వంటకాలను తయారు చేసే విధానాల పై తగు సూచనలు ఇచ్చారు. నాలుగవ తరగతి సిబ్బంది విద్యార్థులకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటులో ఉంది విద్యార్థుల ఆరోగ్య విషయములో బాగోగులు చూసుకుంటూ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారము అందించాలనిఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో వసతి గృహ నాలుగవ తరగతి సిబ్బంది మరియు వార్డెన్లు మసూద్, మాసూం, మైజొద్దిన్,మంజుల,రేణుక,ముస్తఫా , శివ లు పాల్గొన్నారు.